జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
న్యూస్ ఈజ్ రైట్
6-2-29/3/12, 3వ అంతస్తు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004
వివరాలకు సంప్రదించండి : 8886022523

సంపుటి 15 సంచిక 46 | విశాఖపట్నం | ఆదివారం 31 అక్టోబరు 2021 | 8 పేజీలు | వెల : 5.00

## వైసీపీ ఎమ్మెల్యేల్లో కొత్త టెన్షన్!



అమరావతి, అక్టోబరు 30 ప్రజాపాలన ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో పరిణామాలు రోజుకో మలుపు తిరుగుతున్నాయి. ఎప్పటికప్పుడూ పరిస్థితులు మారిపోతున్నాయి. ఇక అధికార పార్టీ వైసీపీలోనూ అదే పరిస్థితి ఉంది. ఇప్పుడక్కడ సీఎం జగన్ కొత్తగా ప్రకటించే మంత్రివర్గంలో ఎవరికి అవకాశం ఉంటుంది? ఎవరిని తొలగిస్తారు? ఎవరిని కొనసాగిస్తారు? అనే చర్చ జోరుగా సాగుతోంది. ఇప్పటికే మంత్రి పదవులపై ఆశ పెట్టుకున్న వాళ్లు ఈ సారి ఆ అవకాశం దక్కుతుందా? అని.. మరోవైపు మంత్రి పదవిలో ఉన్నవాళ్లు పదవి ఉంటుందా? ఊడుతుందా? అనే టెన్షన్‌లో ఉన్నారు. ఇది చాలదన్నట్లుగా ఇప్పుడు అధికార పార్టీ ఎమ్మెల్యేలందరిలోనూ కొత్త టెన్షన్ స్టార్ట్ అయింది. వచ్చే ఎన్నికల్లో అసలు తమకు సీటు దక్కుతుందా? లేదా అనే టెన్షన్‌లో వైసీపీ మంత్రులు ఎమ్మెల్యేలు ఉన్నట్లు తెలుస్తోంది. 2019 ఎన్నికల్లో ఘన విజయంతో తొలిసారి సీఎం కుర్చీపై కూర్చున్న జగన్.. వచ్చే ఎన్నికల్లోనూ అధికారాన్ని కాపాడుకోవాలనే పట్టుదలతో ఉన్నారు. అందుకు ఇప్పటి నుంచే రంగం సిద్ధం చేస్తున్నారు. వచ్చే ఎన్నికల్లో ఎవరికి సీటు కేటాయించాలి? అనే అంశంపై నియోజకవర్గాల వారీగా ఎమ్మెల్యేలు మంత్రుల పనితీరుపై నివేదికలు తెప్పించుకుని పరిశీలిస్తున్నారు. మరోవైపు సిట్టింగ్ ఎమ్మెల్యేలపై ప్రజల్లో అసంతృప్తి ఉందనేది కాదనలేని నిజం. ఎన్నికల్లో విజయం తర్వాత వాళ్లు ప్రజల సమస్యల కంటే.. సొంత వ్యాపారాలపైనే ఎక్కువ దృష్టి పెట్టారనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. దీంతో ఈ సారి చాలా మంది సిట్టింగ్ (మిగతా 2లో..)

## పవన్ రహస్య సర్వే!



అమరావతి, అక్టోబరు 30 ప్రజాపాలన ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్‌లో వచ్చే ఎన్నికలపై ఇప్పటి నుంచే దృష్టి సారించిన జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఆ దిశగా వేగంగా అడుగులు వేస్తున్నట్లే కనిపిస్తున్నారు. 2019 ఎన్నికల్లో ఒంటరిగా పోటి చేసి ఘోర పరాజయం మూట గట్టుకున్న ఆ పార్టీ 2024 ఎన్నికల్లో మాత్రం మంచి ఫలితాలు సాధించాలనే లక్ష్యంగా పెట్టుకుంది. ఆ దిశగా పార్టీ బలోపేతంపై దృష్టి పెట్టడంతో పాటు కాపు సామాజిక వర్గాన్ని తనవైపు తిప్పుకునే ప్రయత్నాలు పవన్ మొదలెట్టారు. ఇప్పుడు వచ్చే ఎన్నికల్లో అభ్యర్థుల ఎంపికపై కసరత్తులు చేసేందుకు సిద్ధమవుతున్నట్లు సమాచారం. అభ్యర్థుల ఎంపిక కోసం రహస్య సర్వే నిర్వహించాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. గత ఎన్నికల్లో నాదెండ్ల మనోహార్ ఆధ్వర్యంలో అంతర్గతంగా వేసిన స్క్రీనింగ్ కమిటీ ఆధారంగా పవన్ అభ్యర్థుల్ని ప్రకటించారు. కానీ వచ్చే ఎన్నికల్లో మాత్రం సర్వే చేయించాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. అందు కోసం తనకు సరైన వనరులు లేకపోవడంతో ముంబయికి చెందిన ఓ సంస్థకు ఈ సర్వే బాధ్యతలు అప్పగించాలని అనుకుంటున్నట్లు ప్రచారం సాగుతోంది. ఏపీలోని 13 జిల్లాల్లో జనసేన తరపున ఈ సంస్థ రంగంలోకి దిగుతుంది. ఆ సంస్థ ప్రతినిధులు ఎవరనేది కూడా తెలీకుండా ఈ రహస్య సర్వే జరగనుందని సమాచారం. ఒకవేళ సర్వే చేసే వ్యక్తులు ఎవరో తెలిస్తే (మిగతా 2లో..)

## ఎంపీలకు ఉచిత విమాన ప్రయాణం బంద్!



అమరావతి, అక్టోబరు 30 ప్రజాపాలన ప్రతినిధి: ఒక్కసారి ఎంపీ అయితే చాలు ఎన్నో సౌకర్యాలు. కేంద్రప్రభుత్వం ఆధ్వర్యంలోని అనేక వ్యవస్థల్లో ఎంపీలకు అపరిమితమైన సౌకర్యాలుంటాయి. టెలిఫోన్ల కేటాయింపు, బిల్లుల చెల్లింపు, విమాన, రైల్ ప్రయాణాలు ఉచితం, లేదా రాయితీలు ఇలా అనేక సౌకర్యాలుంటాయి. అయితే ఇపుడు అలాంటి సౌకర్యాల్లో కొన్నింటిపై వేటుపడింది. ఇప్పటివరకు విమానాల్లో ఉచితంగా ప్రయాణాలు చేస్తున్న ఎంపీలు ఇకనుండి టికెట్లు కొనుక్కుని ప్రయాణం చేయకతప్పదు. ఎందుకంటే ఇప్పటివరకు కేంద్రప్రభుత్వం ఆధ్వర్యంలో నడిచిన ఎయిర్ ఇండియా ప్రైవేటుపరం అయిపోయింది కాబట్టే. వేలం పాటలో ఎయిర్ ఇండియాను టాటా సన్స్ అండ్ కంపెనీ సొంతం చేసుకున్న విషయం అందరికీ తెలిసిందే. ఎప్పుడైతే ఎయిర్ ఇండియా టాటల సొంతం అయిపోయిందో వెంటనే ఎంపీల విమానప్రయాణాల సౌకర్యాన్ని కట్ చేసేశారు. తాజా నిర్ణయం ప్రకారం ఎంపీలు తమ డబ్బులతో టికెట్లు కొనుగోలు చేసి తర్వాత పార్లమెంటు (మిగతా 2లో..)

## గల్లా.. మనసులో ఏముందో?



అమరావతి, అక్టోబరు 30 ప్రజాపాలన ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్‌లో 2024 ఎన్నికల్లో విజయం సాధించి తిరిగి పార్టీని అధికారంలోకి తేవడానికి టీడీపీ అధినేత మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శాయాశక్తులా ప్రయత్నిస్తున్నారు. అధికార వైసీపీ పార్టీని సీఎం జగన్‌ను అడ్డుకునేందుకు వ్యూహాలు రచిస్తున్నారు. పార్టీని గెలిపించడానికి బాబు అన్ని రకాలుగా కష్టపడుతున్నా పార్టీలోని కొంతమంది నాయకులు మాత్రం సైలెంట్‌గా ఉండడం చర్చనీయాంశంగా మారుతోంది. అందులో ముఖ్యంగా గల్లా కుటుంబం పార్టీ కార్యక్రమాల్లో యాక్టివ్‌గా పాల్గొనలేకపోతుండడంతో రకరకాల ఊహాగానాలు వినిపిస్తున్నాయి. గల్లా జయదేవ్ వరుసగా రెండు సార్లు పార్లమెంట్ సభ్యుడిగా గెలిచారు. గుంటూరు ఎంపీగా కొనసాగుతున్నారు. బాబుకు ఆయనతో మంచి అనుబంధమే ఉంది. కానీ రాజకీయాల్లో ఉన్నప్పటికీ జయదేవ్ ఎప్పుడూ సీరియస్‌గా ఉన్నట్లు కనిపించరు. ఎక్కువగా వ్యాపారాలకే పరిమితమవుతున్నారు. ఈ నేపథ్యంలో సొంత పార్టీ నాయకులకే ఆయన అందుబాటులో ఉండడం లేదని గుంటూరు టీడీపీ నాయకులు గతంలో చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లిన సంగతి తెలిసిందే. అయితే పార్టీ తరపున గెలిచిన ముగ్గురు ఎంపీల్లో జయదేవ్ ఒకరు కావడంతో బాబు ఆయన్ని ఏమీ అనలేకపోతున్నారని సమాచారం. జయదేవ్ తరచూ విదేశీ పర్యటనలకు వెళ్తుంటారు. ఇప్పుడాయన (మిగతా 2లో..)

## బద్వేలులో ప్రశాంతంగా ముగిసిన పోలింగ్



కడప, అక్టోబరు 30 ప్రజాపాలన ప్రతినిధి: బద్వేలు అసెంబ్లీ నియోజకవర్గానికి జరిగిన ఉప ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. నియోజకవర్గంలోని 281 పోలింగ్ కేంద్రాల్లో భారీ బందోబస్తు నడుమ పోలింగ్ నిర్వహించారు. కడపటి వార్తలు అందే సమయానికి బద్వేలు నియోజకవర్గంలో 59.58 శాతం పోలింగ్ నమోదు అయింది. ప్రధాన ప్రతిపక్షమైన తెలుగుదేశం పార్టీతోపాటు జనసేన కూడా పోటీ నుండి తప్పుకోవడంతో ఎన్నికల ప్రచార సరళి ఏకపక్షంగా సాగినట్లు తెలుస్తోంది. అయితే ఉనికిని చాటుకోవడం కోసం పోటీ చేసిన కాంగ్రెస్ పార్టీ, బీజేపీ కూడా రంగంలోకి దిగడంతో ఎన్నికకు దారితీసింది. ముఠా కక్షల ఖిల్లాగా పేరుపొందిన ప్రాంతం కావడంతో ఎన్నికల కమిషన్ భారీ బందోబస్తు ఏర్పాటు చేసింది. రాష్ట్ర ఎన్నికల అధికారి విజయానంద్ వెబ్ క్యాస్టింగ్ ద్వారా ఉప ఎన్నికను పర్యవేక్షించగా.. కడప జిల్లా కలెక్టర్ విజయరామరాజు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు అవకాశం లేకుండా చర్యలు చేపట్టారు.

**బీజేపీ ఏజెంట్లుగా తెలుగుదేశం కార్యకర్తలు**

బద్వేల్‌లో ప్రధాన ప్రతిపక్షం టీడీపీ కుట్ర రాజకీయాలకు పాల్పడినట్లు ఆరోపణలు వెల్లువెత్తాయి. ఎన్నికల్లో పోటీ చేయమంటూనే బీజేపీకి బహిరంగ మద్దతు ఇచ్చింది. అంతేకాదు బద్వేల్ నియోజకవర్గంలో చాలాచోట్ల టీడీపీ నాయకులు బీజేపీ ఏజెంట్లుగా మారారు. బీజేపీకి దగ్గరవడానికి బద్వేల్ ఎన్నికలను టీడీపీ వాడుకున్నట్లు స్పష్టమైంది. కాగా తెలుగుదేశం పార్టీ నాయకులు బీజేపీకి మద్దతివ్వడంపై ఆ పార్టీ దళిత నేతల్లో తీవ్ర ఆగ్రహం వ్యక్తమయింది.



### ప్రతి ఒక్కరూ వ్యాక్సిన్ వేయించుకోవాలి: ఉపరాష్ట్రపతి

కృష్ణా: దేశంలోని ప్రతి ఒక్కరూ వ్యాక్సిన్ వేయించుకోవాలని ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు అన్నారు. ప్రజలందరూ తప్పని సరిగా మాస్కు వాడాలని సూచించారు. దేశంలో రోజురోజుకీ కరోనా వైరస్ కేసులు పెరుగుతున్నాయని ఉపరాష్ట్రపతి పేర్కన్నారు. దేశంలో 40 శాతం వరకే వ్యాక్సినేషన్ పూర్తయ్యిందని వెంకయ్యనాయుడు తెలిపారు. 12 గంటల పాటు ప్రభుత్వం నాణ్యమైన కరెంటు ఇవ్వాలన్నారు. వడ్డీ రేట్లు తగ్గించి రైతులకు రుణాలు ఇవ్వాలని ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు సూచించారు.

## శ్రీలంకపై దక్షిణాఫ్రికా థ్రిల్లింగ్ విక్టరీ



షార్జా, అక్టోబరు 30 ప్రజాపాలన ప్రతినిధి: టీ20 ప్రపంచకప్ లో దక్షిణాఫ్రికా థ్రిల్లింగ్ విక్టరీ సాధించింది. శ్రీలంకతో జరిగిన ఈ మ్యాచ్ లో దక్షిణాఫ్రికా 4 వికెట్ల తేడాతో గెలుపొంది.. టోర్నీలో రెండో విజయాన్ని కైవసం చేసుకుంది. టాస్ ఓడి బ్యాటింగ్ చేపట్టిన శ్రీలంక నిర్ణీత 20 ఓవర్లలో 142 పరుగులు మాత్రమే చేసింది. టార్గెట్ ఛేజింగ్ కు దిగిన దక్షిణాఫ్రికా చివర్లో వికెట్లు పడిపోవడం.. సాధించాల్సిన రన్ రేట్ భారీగా పెరడగంతో విజయావకాశాలు మూసుకుపోయినట్లే కనిపించింది. అయితే చివరి ఓవర్లో డేవిడ్ మిల్లర్ రెండు సిక్సులు కొట్టి స్కోర్ అమాంతం పెంచేయగా.. రబాడా ఫోర్ కొట్టి మరో బంతి మిగిలి ఉండగానే గెలుపు అందించాడు. దక్షిణాఫ్రికా 19.5 ఓవర్లలో 143 పరుగులు చేసి ఉత్కంఠ విజయం నమోదు చేసుకుంది.

టాస్ గెలిచి శ్రీలంకకు బ్యాటింగ్ ఇచ్చిన దక్షిణాఫ్రికా కట్టుదిట్టమైన బౌలింగ్ తో భారీ స్కోరు చేయకుండా కళ్లెం వేసింది. బ్యాటింగ్ ప్రారంభించిన నాలుగో ఓవర్ లోనే (మిగతా 2లో..)

జై భీమ్
పూలే, అంబేడ్కర్ రాజ్యాధికార సమితి (PARS)
ఆశయాల సాధన కొరకు నియమించబడిన AP కమిటీలకు
ఆహ్వానం
తేది 31-10-21
వేదిక: అంబేడ్కర్ టీవీ ఆఫీస్ PARS విజయవాడ
సమయం 10:30 AM TO 5 PM
ఎజెండా
1. స్టేట్ కమిటీ
2. చిత్తూరు నుండి శ్రీకాకుళం వరకు ర్యాలీ
3. మాక్ అసెంబ్లీ
4. కమిటీ నామినేషన్స్
5. ఇతర విషయాలపై చర్చా కార్యక్రమం
స్టేట్ వర్కింగ్ కన్వీనర్స్
శ్రీ వల్లెపు చిన్నరెడ్డెప్ప
స్టేట్ వర్కింగ్ కన్వీనర్ PARS
శ్రీ నమ్మి అప్పారావు
స్టేట్ వర్కింగ్ కన్వీనర్ PARS
శ్రీ అయినవిల్లి నారాయణ గౌడ్
స్టేట్ వర్కింగ్ కన్వీనర్ PARS
శ్రీ డాక్టర్ పి.పరమశివన్
స్టేట్ వర్కింగ్ కన్వీనర్ PARS
శ్రీమతి PKM హిల్డన్
స్టేట్ వర్కింగ్ కన్వీనర్ PARS
డాక్టర్ మోదుగుల సుబ్బారావు
స్టేట్ వర్కింగ్ కన్వీనర్ PARS
శ్రీమతి G.సీతామహాలక్ష్మి బహుజన
CWC మెంబర్, ఏపీ ఇంచార్జ్ PARS
ముఖ్య అతిథులు
డాక్టర్. J.B.రాజు బహుజన (IIS-vrs)
నేషనల్ ప్రెసిడెంట్ PARS
డాక్టర్ కె.శివ భాగ్యారావు బహుజన IRS-vrs
నేషనల్ కన్వీనర్ PARS
జై పూలే జై భీమ్ జై బహుజన జై భారత్

## రాష్ట్రాభివృద్ధి జగన్మోహనరెడ్డితోనే సాధ్యం: యం.పి.పి. రజనీకుమారి



**ఘంటశాల, ప్రజాపాలన :** రాష్ట్రాభివృద్ధి ముఖ్యమంత్రి వై.యస్. జగన్మోహనరెడ్డితోనే సాధ్యమనీ యం.పి.పి. వేమూరి రజనీ కుమారి పేర్కొన్నారు. శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సర్వసభ్యసమావేశం యం.పి.డి.ఓ. కె.వి.సుబ్బారావు ఆధ్వర్యంలో, యం.పి.పి.రజనీకుమారి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ఏ.యం.సీ. చైర్మన్ తుమ్మల చంద్ర, జడ్పీటిసి సభ్యులు తుమ్మల మురళీకృష్ణ, తహశీల్దార్ చంద్రశేఖర్‌నాయుడు హాజరయ్యారు. యం.పి.పి. మాట్లాడుతూ ముఖ్యమంత్రి వై.యస్.జగన్మోహనరెడ్డి విద్యా,వైద్యం ప్రత్యేక సారించారనీ, ప్రతి పేదవాడు ప్రతిభావంతుడు కావాలనీ, ప్రతి పేదవాడు కార్పోరేట్ స్థాయిలో వైద్యం చేయించుకోవాలనీ నాడు- నేడుతో పాఠశాలలు, వైద్యశాలలు రూపురేఖలు మార్చటం జరిగిందనీ, దానికి అనుగుణంగా అందరూ దృష్టిపెట్టాలన్నారు. గృహనిర్మాణం, ఎలక్ట్రికల్, ఇరిగేషన్, అర్.అండ్.బి. ఆర్.డబ్ల్యూయస్, పంచాయితీరాజ్, డ్రైనేజ్, ఉపాది హామీ, ఐ.సి.డి.యస్. వైయస్సార్ భీమా తదితర శాఖల పై ఆయా అధికారులు నవరత్నాలు ద్వారా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పధకాలను క్షుణ్ణంగా వివరించారు. జడ్పీటిసి తుమ్మల మురళీకృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వం ఏ పధకం అమలు చేసిన ప్రతి పక్షాలు కోర్టులో వేసి అభివృద్ధిని, సంక్షేమాన్ని అడ్డుకుంటుందనీ, ముఖ్యమంత్రి వై.యస్.జగన్మోహనరెడ్డి చేస్తున్న అభివృద్ధిని చూచి ఓర్వలేక ప్రతి పక్షాలు అవాకులు, చెవాకులు పేల్చటం సరికాదనీ, చేతనైత అభివృద్ధికి సహకరించాలనీ హితవు పలికారు.

## శ్రీలంకపై దక్షిణాఫ్రికా థ్రిల్లింగ్ విక్టరీ

(మొదటి పేజీ తరువాయి)

శ్రీలంక ఓపెనర్ కుశాల్ పెరీరా (7)ను పెవిలియన్ పంపి పట్టు బిగించిన దక్షిణాఫ్రికా.. పవర్ ప్లే వరకు అదే పట్టు కొనసాగించడంతో శ్రీలంక పవర్ ప్లే పూర్తయ్యే సరికి వికెట్ నష్టానికి కేవలం 39 పరుగులు మాత్రమే చేయగలిగింది. అయితే ఆ తర్వాత బ్యాటింగ్ కు దిగిన చరిత్ అసలంక మరో ఓపెనర్ నిశాంకతో కలసి ధాటిగా ఆడి రన్ రేట్ పెంచేశాడు. బ్యాటర్లు పెద్దగా సహకరించకున్నా ఓపెనర్ నిశాంక 19 ఓవర్ వరకు నిలదొక్కుకుని బ్యాట్ ఝుళిపించడంతో శ్రీలంక 142 పరుగులు చేయగలిగింది. దక్షిణాఫ్రికా బౌలర్లలో తబ్రెజ్ షంసి, డ్వెయిన్ ప్రిటోరియస్ మూడేసి వికెట్లు తీయగా .. నోర్జె రెండు వికెట్లు పడగొట్టాడు.

తడబడి ఓటమి అంచులకు చేరి.. అనూహ్య విజయం

శ్రీలంక నిర్దేశించిన 143 పరుగుల లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన దక్షిణాఫ్రికా తడబడుతూ చివరి ఓవర్ వరకు ఓటమి ముంగిట నిలిచింది. నాలుగో ఓవర్లోనే ఒద్దరు ఓపెనర్లను లంక పెవిలియన్ బాట పట్టించడంతో దక్షిణాఫ్రికాపై ఒత్తిడి పెరిగింది. అయితే బావుమా, మార్ క్రమ్ నిలదొక్కుకుని పరుగులు సాధిస్తుండడంతో రన్ రేట్ పెరిగి దక్షిణాఫ్రికా గెలుపు దిశలో వెళ్తున్నట్లు కనిపించింది. అయితే లంక స్పిన్నర్ హసరంగ స్పిన్ మాయాజాలం సృష్టించి మార్క్‌క్రమ్, సఫారీ కెప్టెన్ బవుమా (46), ప్రిటోరియస్ వికెట్లను పడగొట్టడం కలకలం రేపింది. 15 ఓవర్ చివరి బంతికి మార్ క్రమ్ ను ఔట్ చేసిన హసరంగ తిరిగి 18వ ఓవర్లో బంతి తీసుకుని తొలిబంతికి కెప్టెన్ బవుమాను, రెండో బంతికి ప్రిటోరియస్ ను డకౌట్ చేసి హ్యాట్రిక్ సాధించాడు. ముఖ్యంగా మ్యాచ్ ను గెలిపించుకునే యత్నంలో ఉన్న కెప్టెన్ బవుమా ఔట్ కావడంతో సఫారీ జట్టుపై ఒత్తిడి పెరిగింది. చివరి రెండు ఓవర్లలో సఫారీ జట్టు టార్గెట్ 25 పరుగులుగా ఉంది. 19వ ఓవర్లో 10 పరుగులు రాబట్టుకుంది. ఇక టార్గెట్ 6 బంతులు 15 పరుగులుగా మారింది. నాలుగు వికెట్లు చేతిలో ఉన్నాయి. డేవిడ్ మిల్లర్, రబాడా క్రీజులో ఉన్నారు. దక్షిణాఫ్రికా చిక్కుల్లో పడినట్లు హై ఓల్టేజీ వాతావరణం ఏర్పడింది. తొలి బంతికి రబాడ సింగిల్ తీయగా.. రెండు, మూడో బంతులను ఎదుర్కొన్న డేవిడ్ మిల్లర్ వరుసగా రెండు సిక్సులు కొట్టాడు. నాలుగో బంతికి మిల్లర్ సింగిల్ తీశాడు. చివరి రెండు బంతుల్లో రెండు పరుగులు సాధించాల్సి ఉండగా.. 5వ బంతిని రబాడా బౌండరీ కొట్టి విజయం సాధించింది. శ్రీలంక బౌలర్లలో హసరంగ మూడు వికెట్లు పడగొట్టి కెరీర్ లో హ్యాట్రిక్ నమోదు చేసుకోగా.. చమీర రెండు వికెట్లు తీశాడు.

## వైసీపీ ఎమ్మెల్యేల్లో కొత్త టెన్షన్!

(మొదటి పేజీ తరువాయి)

ఎమ్మెల్యేలకు టికెట్ దొరకడం కష్టమేనన్న ఊహాగానాలు వ్యక్తమవుతున్నాయి.మరోవైపు జగన్ ప్రభుత్వం వచ్చాక ఓ రకంగా ఎమ్మెల్యేలకు పని లేకుండా పోయిందనే చెప్పాలి. సంక్షేమ పథకాల ప్రయోజనాలను ఆన్‌లైన్ ద్వారా నేరుగా ప్రజలకే అందిస్తుండడంతో ఎమ్మెల్యేలకు ఏం పని లేకుండా పోయిందనే అభిప్రాయం ఉంది. మరోవైపు నియోజవకవర్గంలో సమస్యలున్నా నిధుల లేమి వేధిస్తోందని స్వయంగా ఆ పార్టీ ఎమ్మెల్యేలే మొరపెట్టుకుంటున్నారు. కానీ కొంతమంది ఎమ్మెల్యేలు మాత్రం సచివాలయాల సందర్శన పేరుతో ప్రజల్లోకి వెళ్తున్నారు. సంక్షేమ పథకాలు అందుతున్నాయో లేదో తెలుసుకుంటున్నారు. అలాంటి నాయకులకు వచ్చే ఎన్నికల్లోనూ సీటు దక్కడం ఖాయమనిపిస్తోంది.ఇక ప్రశాంత్ కిషోర్ టీమ్ సూచనల నేపథ్యంలో ఏపీలోనూ పశ్చిమ బెంగాల్ ఫార్ములాను అమలు చేసేందుకు జగన్ సుముఖంగా ఉన్నట్లు తెలుస్తోంది. గత రెండున్నరేళ్ల కాలంలో స్థానిక ఎమ్మెల్యేలపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత పెరిగింది. సర్వేల్లో కూడా ఇదే తేలింది. ఈ నేపథ్యంలో వచ్చే ఎన్నికల్లోనూ విజయం కోసం పట్టుదలతో ఉన్న జగన్.. ఎక్కువ స్థానాల్లో కొత్త అభ్యర్థులనే నిలబెట్టాలని అనుకుంటున్నట్లు సమాచారం. ఈ ఏడాది పశ్చిమ బెంగాల్ ఎన్నికల్లోనూ పీకే సూచన మేరకు మమతా బెనర్జీ ఎక్కువ స్థానాల్లో కొంత వాళ్లకు అవకాశమిచ్చి వరుసగా మూడో సారి అధికారంలోకి వచ్చారు. ఇప్పుడు ఏపీలోనూ జగన్ అదే బాటలో సాగేలా కనిపిస్తున్నారు.

# దేశ సంపదను కార్పొరేట్ కంపెనీలకు కట్టబెడుతున్న మోడీ సర్కార్



విశాఖపట్నం, అక్టోబర్ 30 (ప్రజాపాలన బ్యూరో ) మోడీ ప్రభుత్వం దేశ సంపదను కార్పొరేట్ కంపెనీలకు కట్ట పెడుతోందని జాతీయ ప్రజా ఉద్యమ కారిణి మేధా పట్కార్ తీవ్రంగా విమర్శించారు.ఆమె విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ పరిరక్షణ పోరాట కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న దీక్షా శిబిరాన్ని ఆమె సందర్శించి సంఘీభావం తెలిపారు.మోడీ ప్రభుతం నిర్ణయాలకు వ్యతిరేకంగా వ్యతిరేకంగా విశాఖ ఉక్కు కర్మాగారం లో ఐక్య ఉద్యమం గడచిన 261 రోజులుగా జరుగుతోందని, ఇది అనేక ఉద్యమాలకు ప్రేరణగా నిలుస్తోంది ఆమె వివరించారు. ఈ ఉద్యమ స్ఫూర్తితో మరింత ఐక్యంగా ఉద్యమాలు జరిగితేనే దేశ పాలకుల నిరంకుశ నిర్ణయాలపై ప్రభావం చూపుతుందని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. దేశ నిర్మాణంలో కార్మికులు, కర్షకులు ప్రధాన భూమిక పోషిస్తున్నారని ఆమె అన్నారు. కనుక ఈ ఐక్య ఉద్యమాలను బలోపేతం చేయడం మనందరి కర్తవ్యం భావించాలని ఆమె పిలుపునిచ్చారు.

ఐ ఎఫ్ టి యు జాతీయ అధ్యక్షురాలు డాక్టర్ అపర్ణ మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థల ద్వారా దేశ ఆర్థిక వ్యవస్థ పటిష్టంగా నేటి వరకు ఉందని ఆమె అన్నారు. దేశ ప్రజలపై మోడీ ప్రభుత్వం అత్యధిక భారాలు మోపడం వల్ల ప్రజలు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని ఆమె వివరించారు. ప్రజల పై జరుగుతున్న దాడిని తిప్పికొట్టడానికి ఐక్య పోరాటాలు నిర్మించాలని ఆమె పిలుపునిచ్చారు. ఐ ఎఫ్ టి యు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం వెంకటేశ్వర్లు, ఐ.ఎఫ్.టి.యు రాష్ట్ర అధ్యక్షులు ప్రసాద్, సోంపేట పర్యావరణ పరిరక్షణ ప్రతినిధి డాక్టర్ రాజు తదితరులు మాట్లాడుతూ విశాఖ ఉక్కు కర్మాగారం పై కేంద్ర నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు.

ఈ కార్యక్రమంలో విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ప్రతినిధులు జె అయోధ్య రామ్, గంధం వెంకట్రావు, డి ఆదినారాయణ, కె సత్యనారాయణ రావు, బొడ్డు పైడిరాజు, దాలినాయుడు, విళ్ళ రామోహన్ కుమార్, వరసాల శ్రీనివాస్, రామ్ కుమార్, కామేశ్వరరావు, నీరుకొండ రామచంద్ర రావు మాట్లాడుతూ ఐక్య ఉద్యమాలకు స్ఫూర్తినిచ్చే విధంగా పోరాటం కొనసాగిస్తున్నామని వారు వివరించారు.

దీక్షా శిబిరంలో %వీవీవీ,ఔ=వీ-1,=ాడ=ా% విభాగాల ప్రతినిధులు యు వెంకటేశ్వర్లు, వి ప్రసాద్, కె బాలశౌరి, బి.ఎన్. మధుసూదన్, రతన్ రాజు, ఏ దుర్గాప్రసాద్, వి మురళి, కె. హరి బాబు, బి. అప్పలరాజు, ఎం డి ఎం భాష, కె. సూర్యనారాయణ, చంద్రమోహన్, ఎన్. కొండలరావు, బి సత్యనారాయణ, కె. సుబ్బరాజు, డి సత్యనారాయణ, త్రినాథ్, నాగేశ్వరరావు, లింగరాజు, ఎం వి ఎన్ మూర్తి, ఎం వి రాజు, ఎం శ్రీనివాస్ తదితరులతోపాటు అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## విశాఖ లో పతాక శీర్షిక కు చేరుకున్న సురభి నాటకోత్సవాలు



విశాఖపట్నం, అక్టోబర్ 30 (ప్రజాపాలన బ్యూరో ) :సురభి నాటకోత్సవాలు పతాక శీర్షికకు చేరుకున్నాయి. శుక్రవారం ప్రదర్శించిన వన దేవతలు సమ్మక్క సారాలమ్మ మేడారం జాతర నాటకం ప్రేక్షకులను మైమరిపించింది. సురభి సింధూరి కొండలరావు రచించిన శ్రీ సమ్మక్క సారాలమ్మ నాటకం ఎంతగానో ఆకట్టుకుంది. రంగ సాయి నాటక సంఘం కళాభారతి వేదికగా నిర్వహిస్తున్న ఈ నాటకోత్సవాలలో శుక్రవారం ప్రదర్శన ప్రారంభ కార్యక్రమంలో పొన్నాడ మోహనరావు, ఆళ్ల నాగేశ్వరరావు, దేవి శ్రీ, అల్లూ రమేష్, షాజహాన్, ధర్మివతి, జమ్మా చిన్న బాబు, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు. ఎన్. నాగేశ్వరరావు వ్యాఖ్యాతగా వ్యవహరించిన ఈ కార్యక్రమంలో రంగ సాయి నాటక సంఘం వ్యవస్థాపకులు బాదంగీర్ సాయి మాట్లాడుతూ ఎన్నో వ్యయ ప్రయాశలకోర్చి ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రజలు సహకరించి ఈ ఉత్సవాలు విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. శ్రీ సాయి సంతోషి (సురభి) నాట్య మండలి వ్యవస్థాపకులు సింధూరి సంతోష్ సహా పలువురు ప్రసంగించారు.



## ప్రజల ఆస్తులను దోచుకోవడమే జగన్ ప్రభుత్వ లక్ష్యం: టీడీపీ ఆరోపణ



విశాఖపట్నం, అక్టోబర్ 30 (ప్రజాపాలన బ్యూరో ) :ప్రజల ఆస్తులను దోచుకోవడం లో భాగంగానే ఎయిడెడ్ స్కూల్స్ పై వైసీపీ ప్రభుత్వం కన్ను వేసిందని తెలుగుదేశం పార్టీ శాసన సభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు, పల్లా శ్రీనివాస్ రావు లు ఆరోపించారు.శనివారం ఎయిడెడ్ పాఠశాల ల బాధితులకు సంఘీభావం తెలుపుతూ జి వి. ఎం. సి. గాంధీ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమాన్ని టిడిపి నాయకులు చేపట్టారు. ఎన్నో ఏళ్లుగా నడుస్తున్న ఎయిడెడ్ పాఠశాల లను మూసి వేయాలనుకోవడం వెనుకాల పెద్ద కుట్ర దాగి ఉందని ఆరోపించారు. బాధితులకు న్యాయం జరిగే వరకు తెలుగుదేశం పార్టీ అండ గా ఉంటుందన్నారు. అనంతరం ప్రభుత్వానికి వ్యతిరేక%శీ%గా నినాదాలు చేస్తూ మానవ హారాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమం లో తెలుగు దేశం మహిళా నాయకురాళ్లు మజ్జి రమణి, నూర్జాహన్, పల్లా ఉమా, కె. అప్పలనరసమ్మ, వై. ఆదిలక్ష్మి, ఎస్. కనక మహాలక్ష్మి, వై. మధులత, టీడీపి నాయకులు కాళ్ళ శ్రీనివాస రావు, మీడియా ఇంచార్జ్ వై. శ్రీనివాస్ రావు, సురేంద్ర, మహమ్మద్ ఇలియాస్, ఇసరపు వాసు, టీ. ఎన్. టి. యు. సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్. శివాజీ, ఎయిడెడ్ పాఠశాల ల బాధితులు, విద్యార్థుల తల్లి దండ్రులు పెద్ద సంఖ్య లో పాల్గున్నారు.



# ఎంపీలకు ఉచిత విమాన ప్రయాణం బంద్

(మొదటి పేజీ తరువాయి)

సచివాలయానికి రీఎంబర్స్ మెంటుకు దరఖాస్తు చేసుకోవాలి.అలాగే కేంద్రియ విద్యాలయాల్లో ఎంపీలకు 10 శాతం రిజర్వేన్ ఉండేది. ఇది సరిపోకపోతే కేంద్రమంత్రి విచక్షణతో ఎంపీలు మరిన్ని సీట్లను తీసుకునేవారు. ఇపుడు ఆ రిజర్వేషన్ ప్రక్రియను కూడా కేంద్రం రద్దుచేసేసింది. మరి కేంద్రియ విద్యాలయాల సీట్లలో ఎంపీల కోటాను కేంద్రం ఎందుకు రద్దుచేసిందో తెలియటంలేదు. ఇప్పటికే ఎంపీ ల్యాడ్స్ ఫండ్లను కూడా నిలిపేసింది. అభివృద్ధి కార్యక్రమాల పేరుతో ఏటా ప్రతి ఎంపీకి కేంద్రం రు. 5 కోట్లను మంజూరు చేస్తోంది.అయితే కొన్ని చోట్ల ఈ ఫండ్స్ దుర్వినియోగం అవుతున్నాయనే ఆరోపణలు వినబడుతున్నాయి. దాంతో హెూలు మొత్తంగా ఫండ్స్ రిలీజ్ ను కేంద్రం ఫ్రీజ్ చేసేసింది. ఇప్పటికే పార్లమెంటు క్యాంటిన్ లో దొరికే ఆహారం ధరలు బాగా పెంచేసిన విషయం తెలిసిందే. ఇక మళ్ళీ ఎయిర్ ఇండియా విషయానికి వస్తే ఎప్పుడైతే ఎయిర్ ఇండియా ప్రభుత్వం చేతుల్లోకి వెళ్ళిందో అప్పటినుండే నిర్వహణ అస్తవ్యస్తంగా తయారైంది.సమయాన్ని పాటించకపోవటం, రాయితీలను ఇష్టం వచ్చినట్లు ఇచ్చేయటం, చివరి నిముషంలో విమానాలను రద్దుచేసినా ప్రయాణీలకు సరైన సమాచారం ఇవ్వకపోవటం లాంటి అనేక అవకతవకలు జరిగాయి. కేంద్రమంత్రులు, ఎంపీల కోసం విమానాలను గంటపాటు నిలిపేసిన ఘటనలు చాలానే ఉన్నాయి. అదే అంతకుముందు కచ్చితమైన ప్రయాణ సమాయాన్ని పాటించినట్లు రికార్డులు చెబుతున్నాయి. ఏదేమైనా ఎంపీల సౌకర్యాల్లో కోతలు అయితే మొదలయ్యాయి. ముందు ముందు ఇంకెన్ని కోతలు పడతాయో చూడాల్సిందే.

# గల్లా.. మనసులో ఏముందో?

(మొదటి పేజీ తరువాయి)

తనయుడు సినీ రంగ ప్రవేశం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆయన రాజకీయాలకు ఎక్కువ సమయం కేటాయించడం లేదనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. ఇటీవల టీడీపీ కార్యాలయాలపై వైసీపీ శ్రేణుల దాడులకు నిరసనగా బాబు 36 గంటల దీక్ష చేశారు. ఆ తర్వాత రాష్ట్రపతిని కలిసి ఫిర్యాదు చేసేందుకు ఢిల్లీ కూడా వెళ్లారు. కానీ ఆ దీక్షలోనూ ఢిల్లీ పర్యటనలోనూ జయదేవ్ ఎక్కడా కనిపించలేదు. ఒకవేళ జయదేవ్ బిజీగా ఉన్నారు అనకుంటే ఆయన తల్లి గల్లా అరుణకుమారి కచ్చితంగా బాబు దీక్షకు వచ్చేవారు. కానీ ఆమె కూడా పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారు.బాబు చిత్తురూ జిల్లా వచ్చినా అరుణకుమారి ఆయన్ని కలిసే ప్రయత్నం చేయలేదు. దీంతో టీడీపీలో అసలు గల్లా కుటుంబం ఉందా? అనే అనుమానాలు రేకెత్తుతున్నాయి. వచ్చే ఎన్నికల్లో జయదేవ్ పార్టీ తరపున పోటీ చేస్తారా? అన్నది కూడా సందేహంగానే మారుతుందని విశ్లేషకులు అంటున్నారు. వ్యాపారాల కారణంగా ఆయన రాజకీయాల నుంచి తప్పుకోవాలని చూస్తున్నారని టాక్ వినిపిస్తోంది.

## పవన్ రహస్య సర్వే!

(మొదటి పేజీ తరువాయి)

సీటు కోసం ఆశ పడుతున్న అభ్యర్థులు వాళ్లను ప్రసన్నం చేసుకునే అవకాశం ఉంటుంది. అందుకే ఎవరు సర్వే చేస్తున్నారో తెలీకుండానే రహస్యంగా ఈ ప్రక్రియను చేపట్టనున్నారు.అయితే పార్టీ అభ్యర్థులను ఎంపిక చేసేందుకు ఇలాంటి కార్పొరేట్ సంస్థలపై ఆధారపడడం ఎంతవరకూ కరెక్ట్ అనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. ముంబయికి చెందిన సంస్థ అంటే కచ్చితంగా సామాజిక మాధ్యమాలపై ఎక్కువగా ఆధారపడే అవకాశముంది. మరోవైపు జనసేనలో ప్రస్తుతం ఉన్న నాయకులంతా సోషల్ మీడియాలో రెచ్చిపోయే వాళ్లే కానీ ప్రజల్లోకి వెళ్లేవాళ్లు చాలా తక్కువ. దీంతో ఒకవేళ ఆ సంస్థ కేవలం సామాజిక మాధ్యమాల్లోచూసి మాత్రమే అభ్యర్థులను ఎంపిక చేస్తే మొదటికే మోసం వచ్చే ప్రమాదం ఉందని రాజకీయ నిపుణులు భావిస్తున్నారు.ఇక ఈ సర్వే ముగిసినా కానీ జనసేనకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో పోటీ చేసేందుకు అభ్యర్థులు దొరుకుతారా? అన్నది మరో ప్రశ్న. గత ఎన్నికల్లో సోలో పోటీ అంటూనే బరిలో దిగిన పవన్‌కు చాలా స్థానాల్లో పోటీ చేసేందుకు అభ్యర్థులు కరువయ్యారనేది తెలిసిన విషయమే. ఈ సారి ఇప్పటికే జనసేన బీజేపీతో పొత్తులో ఉంది. ఎన్నికల నాటికి టీడీపీ కూడా వాళ్లతో చేరుతుందనే టాక్ ఉంది. ఈ నేపథ్యంలో అభ్యర్థుల విషయంలో పవన్ ఎలా వ్యవహరిస్తారో చూడాలి. ఆయన మాత్రం ఇప్పటికైతే నియోజకవర్గానికి ఇద్దరు చొప్పున అభ్యర్థులను ఎంపిక చేసి తనకు లిస్ట్ ఇవ్వాలని చెప్పినట్లు సమాచారం. ఇలా ఎంపిక చేసినప్పటికీ వచ్చే ఎన్నికల్లో పొత్తుల నేపథ్యంలో వాళ్లలో చాలా మంది త్యాగం చేయాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో పవన్ అనుసరిస్తున్న వ్యూహాలెంటో అర్థం కాకుండా ఉందని రాజకీయ నిపుణులు అంటున్నారు.

## మహా పాదయాత్రకు అనుమతి: డీజీపీ సవాంగ్



అమరావతి: రాష్ట్రంలో అమరావతి రైతుల మహా పాదయాత్రకు డీజీపీ సవాంగ్ అనుమతి ఇచ్చారు. రైతుల పాదయాత్రకు 20 షరతులతో డీజీపీ అనుమతి ఇచ్చారు. హైకోర్టు ఆదేశాల మేరకు పాదయాత్రకు అనుమతిస్తున్నట్టు డీజీపీ ప్రకటించారు. గుంటూరు అర్బన్, రూరల్, ప్రకాశం, నెల్లూరు, తిరుపతి అర్బన్ ఏస్పీలకు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేసారు. రైతుల పాదయాత్రకు పూర్తి బందోబస్తు కల్పించాలని డీజీపీ ఉత్తర్వులు ఇచ్చారు.పాదయాత్ర సందర్భంగా రెచ్చగొట్టే ఉపన్యాసాలు, డీజే సౌండ్లు, బహిరంగసభలు నిర్వహించొద్దని డీజీపీ పేర్కొన్నారు. కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు, మండలాల్లో ఎన్నికలు నిర్వహిస్తుండటంతో ఎన్నికల కోడ్ పాటించాలని ఆదేశాలు జారీ చేసారు. రైతుల పాదయాత్రలో 157 మందికి మించి పాల్గొనకూడదని డీజీపీ ఆదేశించారు. రైతుల పాదయాత్ర సందర్భంగా ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించవద్దని డీజీపీ షరతు విధించారు. ప్రతి రోజు ఉ.6 గంటల నుంచి సా.6 గంటలలోగా పాదయాత్ర ముగించాలని డీజీపీ సవాంగ్ ఆదేశించారు.

## రాజకీయ సన్యాసం చేస్తా: శిల్పా చక్రపాణిరెడ్డి



కర్నూలు: వర్ధన్ బ్యాంకులో ఒక్క రూపాయి తీసుకున్నట్లు నిరూపిస్తే రాజకీయ సన్యాసం చేస్తానని ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి ప్రకటించారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ వర్ధన్ బ్యాంకులో ఒక్క రూపాయి వాటా లేదని తెలిపారు. వాటా ఉన్నట్లు నిరూపిస్తే గొంతు కోసుకుంటానని చెప్పారు. మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి మాటలకు విలువ లేదని చెప్పారు. హత్యా రాజకీయాలకు కేరాఫ్ అడ్రస్ బుడ్డా వంశమని శిల్పా చక్రపాణిరెడ్డి ధ్వజమెత్తారు.

# పగలు, రాత్రి, ఎండా, వాన, చలిని లెక్కచేయక ప్రజలను కాపాడే వాడే పోలీస్

## పోలీస్ సిబ్బంది ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించడం మా బాధ్యత: రూరల్ ఎస్పి విశాల్ గున్ని






గుంటూరు, అక్టోబరు 30 ప్రజాపాలన ప్రతినిధి: పోలీస్ సిబ్బంది ఆరోగ్యము పట్ల శ్రద్ధ వహించడం మా బాధ్యత, రాష్ట్రములోనే మొదటిసారిగా పోలీస్ స్టేషన్ స్థాయిలో సిబ్బందికి ప్రతి రోజు వ్యాయామాలు నిర్వహిస్తున్నామని ఎస్పీ విశాల్ గున్ని అన్నారు. శనివారం గుంటూరు రూరల్ జిల్లా పోలీస్ ఆధ్వర్యములో లిపోలీస్ అమర వీరుల సంస్మరణ వారోత్సవాలు-2021లి సందర్భంగా లిరమేష్ హాస్పిటల్స్,గుంటూరు వారి సహకారంతోలి స్థానిక పోలీస్ కళ్యాణమండపములో పోలీస్ వారి కొరకు ఏర్పాటు చేసిన లివైద్య శిబిరమును(Medical Camp)ను రిబ్బన్ కత్తిరించి ప్రారంభించిన లిగుంటూరు రూరల్ ఎస్పీ శ్రీ విశాల్ గున్ని ఐపీఎస్ . ఎస్పీ ని,రమేష్ ఆసుపత్రి మరియు రెడ్ క్రాస్ సొసైటీ నుండి వైద్య శిబిరానికి విచ్చేసిన వైద్యులను లిప్రత్యేక బలగాల సిబ్బంది పుష్ప గుచ్ఛాలతో సాదరంగా ఆహ్వానించారు.లి ఎస్పీ విశాల్ గున్ని , రమేష్ హాస్పిటల్ మరియు రెడ్ క్రాస్ సొసైటీ నుండి వైద్య శిబిరానికి విచ్చేసిన వైద్యులతో కలసి లిజ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భముగా ఎస్పీ విశాల్ గున్ని మాట్లాడుతూ మన కోసం ప్రాణత్యాగం చేసిన ఆ అమరవీరుల త్యాగాలను స్మరించుకోవడం ఎంతో ప్రాముఖ్యం.వారి త్యాగానికి గుర్తుగా ఈ రోజు వైద్యశిబిరం నిర్వహించడం అభినందనీయమని అన్నారు.వైద్య శిబిరం నిర్వహణకు తోడ్పాటు అందించుటకు ముందుకు వచ్చిన రమేష్ హాస్పిటల్,గుంటూరు మరియు రెడ్ క్రాస్ సొసైటీ గుంటూరు వారికి హృదయ పూర్వక ధాన్యవాదములు అని తెలిపారు.పగలు, రాత్రి,ఎండ, వాన,చలి వంటి వాటిని కూడా పట్టించుకోకుండా నిత్యం ప్రజా రక్షణే ధ్యేయముగా పనిచేసే పోలీస్ వారికి శారీరక ఆరోగ్యం ఎంతో ముఖ్యం.మనం ఆరోగ్యంగా ఉన్నప్పుడే ప్రజలకు మంచి సేవలు అందించగలమని, ప్రతి ఒక్కరు రోజులో కొద్ది సమయమైనా వ్యాయామానికి కేటాయించాలి అని పోలీస్ సిబ్బందికి సూచించారు. కరోనా మహమ్మారి వ్యాప్తి నియంత్రణలో పోలీస్ వారు అలుపెరుగక విధులు నిర్వహించడం,బందోబస్తులప్పుడు గంటల తరబడి నిలబడుతూ విధులు నిర్వహించడం ఎంతో శ్రమతో కూడుకున్నవి కానీ మనం ఎప్పుడైతే శారీరకంగా ఆరోగ్యంగా ఉంటామో అప్పుడే సమర్ధవంతంగా విధులు నిర్వహించగలం.కావున ప్రతి ఒక్కరు తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని అన్నారు. పోలీస్ విధుల్లో నిత్యం ఎన్నో సవాళ్లు ఎదురౌతాయి,కొన్ని సార్లు మానసిక వత్తిడికి గురౌతాము.కావున మానసిక ఒత్తిడిని తట్టుకునే విధముగా వ్యాయామాలు,యోగా మరియు మెడిటేషన్ వంటివి చేయడం అలవాటు చేసుకోవాలని, మన పోలీస్ శాఖలో హోమ్ గార్డ్స్, కానిస్టేబుల్స్,హెడ్ కానిస్టేబుళ్ళు యొక్క పాత్ర ఎంతో కీలకం,వారు ఆరోగ్యంగా ఉన్నప్పుడే పోలీస్ వ్యవస్థ సమర్ధగవంతముగా పని చేస్తుంది.అప్పుడే మంచి ఫలితాలను సాధిస్తుందని అన్నారు.లిపోలీస్ సిబ్బంది యొక్క ఆరోగ్యాన్ని కాపాడటం కోసమే రాష్ట్రములో ఎన్నడూ లేని విధముగా పోలీస్ స్టేషన్ స్థాయిలో ప్రతి రోజు పోలీస్ సిబ్బందికి వివిధ రకాల వ్యాయామాలు మరియు యోగ వంటివి మా పోలీస్ అధికారులు నిర్వహిస్తున్నారని అన్నారు.ఎస్పీ వైద్య శిబిరంలో ఏర్పాటు చేసిన రక్తపోటు,గుండె,ఎముకలు,కన్ను,పన్ను,సాధారణ పరీక్ష మరియు ఇతర పరీక్ష కేంద్రాలను సందర్శించి సిబ్బంది అందరూ తప్పక ఆరోగ్య పరీక్షలు చేపించుకోవాలని తెలిపారు.రెడ్ క్రాస్ సొసైటీ వారు ఏర్పాటు చేసిన రక్త దానం శిబిరం నందు రక్తదానం చేస్తున్న ప్రత్యేక బలగాల సిబ్బందిని అభినందించారు. వైద్య శిబిరానికి విచ్చేసిన వైద్యులు ఆరోగ్యంగా ఉండటానికి తీసుకోవలసిన జాగ్రత్తలు,ఆహార నియమాలు మరియు వివిధ శారీరక రోగాలను అవి రాక ముందుగానే ఏ విధముగా పసిగట్టాలనే అవగాహనను పోలీస్ అధికారులు మరియు సిబ్బందికి కల్పించారు.వైద్య శిబిరానికి హాజరైన పోలీసులకు కార్యక్రమానికి విచ్చేసిన వైద్యులు వివిధ ఆరోగ్య పరీక్షలు నిర్వహించి,తగు సలహాలు, సూచనలు చేశారు. ఈ కార్యక్రమములో అదనపు ఎస్పీలు రిశాంత్ రెడ్డి ఐపీఎస్ ,%చీమా% మూర్తి ,డిఎస్పీలు కమలాకర్ ,చిన్ని కృష్ణ ,రమేష్ హాస్పిటల్, గుంటూరు డెప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ డా. రాయపాటి మమత ,డా.అపర్ణ ,స్త్రీ సంబంధ నిపుణులు డా.ఫారూఖ్ ,హృద్రోగ సంబంధ నిపుణులు, డా.కుగ్నేష్ ,ఎముకల వైద్య నిపుణులు, డా.హర్షిత ,కంటి వైద్య నిపుణులు, డా.శివ , పంటి వైద్య నిపుణులు, డా.చైతన్య ,సాధారణ వైద్య విభాగము, డా.భాస్కర్ ,రెడ్ క్రాస్ సొసైటీ,గుంటూరు మరియు ఇతర పోలీస్ అధికారులు,సిబ్బంది, మీడియా మిత్రులు పాల్గొన్నారు.



## ఆళ్ల సతీష్ చౌదరికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే అబ్బయ్య చౌదరి

ఏలూరు అక్టోబరు 30 ప్రజాపాలన ప్రతినిధి: ఏలూరు దెందులూరు నియోజకవర్గం శాసనసభ్యులు కొఠారి అబ్బయ్య చౌదరి కొఠారు రామచంద్రరావు ఆశీస్సులతో పుట్టినరోజు జరుపుకుంటున్న ఏలూరు పార్లమెంటు రైతు విభాగం అధ్యక్షులు మరియు పశ్చిమ గోదావరి జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ గౌరవనీయులు.శ్రీ.ఆళ్ళ సతీష్ చౌదరి నా మా హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలుపుకుంటున్నాను. ఆ భగవంతుడు మీకు ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు ప్రసాదించాలని మనసారా కోరుకుంటూ దెందులూరు నియోజకవర్గం ప్రజా ప్రతినిధులు వైఎస్ఆర్సిపి అభిమానులు వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఎంపీడీవో తుమ్మల లక్ష్మీలీల పదవీ విరమణ కార్య క్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రావు



నందిగామ అక్టోబర్ 30 ప్రజాపాలన ప్రతినిధి: మండ ల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన ఎంపీడీవో తుమ్మల లక్ష్మీలీల పదవి విరమణ మరియు సన్మాన కార్యక్రమంలో శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జ గన్ మోహన్ రావు పాల్గొని ,ఎంపీడీవో లక్ష్మీలీలని ఘ నంగా సత్కరించారుఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ శ్రీమతి లక్ష్మీలీలా నందిగామ ఎంపీడీవోగా బా ధ్యతలు చేపట్టిన నాటి నుండి అత్యంత క్రమశిక్షణ ,ని బద్ధతతో పని చేసి మంచి పేరు సంపాదించుకు న్నార ని ,అదేవిధంగా నందిగామ అభివృద్ధి కూడా తన వం తు కృషి చేస్తూ మండల పరిషత్ కార్యాలయానికి వ చ్చే ప్రజలతో ఎంతో అనుకువుగా మెలుగుతూ వారికి విశిష్ట సేవలందిచారని తెలిపారు ,అనంతరం ఆమె శే షజీవితం సుఖ సంతోషాలతో గడపాలని ఆకాంక్షిస్తూ ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఏపీ స్టేట్ ఆగ్రో కార్పొరేషన్ డైరెక్టర్ కొండారెడ్డి ,జెడ్పిటిసి గాదెల బాబు, ఎంపీపీ సుందరమ్మ ,వైస్ ఎంపీపీ ఆకుల హ నుమంతరావు ,వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## టీడీపీ నుండి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు



జగ్గయ్యపేట అక్టోబర్ 30 ప్రజా పాలన ప్రతినిధి:జ గ్గ య్య పేట పట్టణ తెలుగుదేశం పార్టీ నుండి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలోకి పలువురు చేరారు. శనివారం పట్ట ణంలోని క్రిస్టియన్ పేట కు చెందిన జి. పరంధామ, మి ట్టగూడెం కు చెందిన షేక్ సమ్మద్ లు తెలుగుదేశం పా ర్టీని వీడి ప్రభుత్వ విప్, జగ్గయ్యపేట శాసనసభ్యులు సామినేని ఉదయభాను సమక్షంలో వైఎస్ఆర్ కాం గ్రె స్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికీ పార్టీ కండు వా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.

## ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్ర మంలో పాల్గొన్న ఎమ్మెల్యేలు మొండితోక జగన్ మో హన్ రావు ,వసంత కృష్ణ ప్రసాద్



నందిగామ అక్టోబర్ 30 ప్రజా పాలన ప్రతినిధి: మండ లంలోని ఐతవరం గ్రామంలో శ్రీ ఆంజనేయ స్వామి దే వాలయ పునఃప్రతిష్ట మహోత్సవాల్లో భాగంగా నేడు ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టా మహోత్సవ కా ర్య క్రమంలో శాసనసభ్యుడు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు ,ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ పాల్గొ ని స్వామివారిని దర్శించుకొని ,ప్రత్యేక పూజలు నిర్వ హించారు ఈ కార్యక్రమంలో ఐతవరం గ్రామ ప్రజలు ,వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో ఉపరాష్ట్రపతి నాలుగు రోజుల పర్యటన



గన్నవరం, ప్రజాపాలన అక్టోబర్, 30: రాష్ట్రంలో నాలుగు రోజుల పర్యటన సందర్భంగా భారత ఉ పరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు శనివారం ఉదయం గన్నవరం చేరుకున్నారు. గోవా నుండి ఎయిర్ ఫోర్స్ కు చెందిన ప్రత్యేక విమానంలో శనివారం ఉదయం 11.08 ని.లకు గన్నవరంవిమానాశ్రయంచేరుకున్నారు. ఉప రాష్ట్రపతికి రాష్ట్ర గవర్నర్ విశ్వభూషణ్ హరిచందన్ శాలువా కప్పి, పుష్ప గుచ్చం అందించి ఘనంగా స్వాగతం పలికారు. స్వాగతం పలికిన వారిలో రాష్ట దేవాదాయ శాఖ మంత్రి వెలంపల్లి శ్రీనివాస్ ,మాజీ మంత్రి కామినేని శ్రీనివాస్, డిజిపి గౌతం సవాంగ్ , రాష్ట్ర ప్రభుత్వ పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కరికాల వలవన్, ముఖ్యమంత్రి కార్యాలయం ప్రత్యేక కార్యదర్శి రేవు ముత్యాలరాజు, విజయవాడ నగర పోలీస్ కమీషనర్ బి . శ్రీనివాసులు, జిల్లా కలెక్టర్ జె. నివాస్, ప్రోటోకాల్ డైరెక్టర్ బాలసుబ్రహ్మణ్య రెడ్డి,విజయవాడ నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, జాయింట్ కలెక్టర్ (అభివృద్ధి) ఎల్.శివశంకర్, అనంతరం ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు గన్నవరం నుండి బయలుదేరి ఉంగుటూరు మండలం ఆత్కూరు లోని స్వర్ణభారతి ట్రస్ట్ కు బయలుదేరి వెళ్లారు.

## పదవీ విరమణ కార్యక్రమంలో శాసనసభ్యుడు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు




కంచికచర్ల అక్టోబర్ 30 ప్రజా పాలన ప్రతినిధి: మండ లంలోని గండేపల్లి గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠ శాలలో ఉపాధ్యాయుడిగా పని చేసి పదవీ విరమణ పొందిన యస్ కాంతారావు సన్మాన కార్యక్రమంలో శా సనసభ్యుడు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రా వు పాల్గొని టీచర్ కాంతారావుని ఘనంగా సత్కరిం చారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవితం లో కొన్ని ముఖ్యమైన ఘట్టాలుంటాయని ,వాటిల్లో ప్రభుత్వ ఉద్యోగుల పదవీ విరమణ కూడా ఘట్టమని ,ప్రతి ఉపాధ్యాయుడు నిజాయితీతో ,కర్తవ్య దీక్షతోప నిచేయాలని ,అలాంటప్పుడే విద్యార్థుల జీవితాలు బాగుపడతాయని ,ఉత్తమ ఉపాధ్యాయులే అత్యుత్త మ విద్యార్థులను తయారు చేస్తారని ,తద్వారా సమా జ హితానికి తోడ్పడతారని తెలిపారు.ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఉ పాధ్యాయులు ,సిబ్బంది ,విద్యార్థులు పాల్గొన్నారు.

## మందుగుండు సామాగ్రి అమ్మే విక్రయదారులతో తాసిల్దార్ సమావేశం

బంటుమిల్లి ప్రజా పాలన ప్రతినిధి అక్టోబర్ 30 బంటుమిల్లి తాసిల్దార్ కలగర గోపాలకృష్ణ శనివారం రెవెన్యూ పోలీస్ అగ్నిమాపక అధికారు ల మరియు విక్రయదారులు తో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా తాసిల్దార్ గోపాలకృష్ణ మాట్లాడుతూ నిబంధనల మేరకు విక్రయదారులు తాత్కాలిక రేకుల షెడ్లు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు షాపు దగ్గర లో మంచినీరు ఇసుక శానిటైజర్ ముందస్తు చర్యగా తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలన్నారు శానిటైజర్ కొద్ది దూరంలో ఉంచుకోవాలి అన్నారు షాప్ షాప్ కి మధ్య ఖాళీ ఉంచుకుని విక్రయాలు జరుపుకోవాలని చిన్నపిల్లలను ఎట్టి పరిస్థితుల్లో షాపులో వద్దకు తీసుకు రావద్దని అన్నారు పిల్లలు వచ్చిన మందుగుండు సామాగ్రి అమ్మ రాదని అన్నారు బంటుమిల్లి కాలేజీ దగ్గర్లో బారికేడ్లు ఏర్పాటు చేసి అవసరమైన సిబ్బందిని బందోబస్తు ఉంచాలన బంటుమిల్లి ఎస్ఐ తాళం తిరుమల రావుకు సూచించారు మచిలీపట్నం ఆర్డీవో ఖాజావలి ఆదేశానుసారం బంటుమిల్లి లో షాపు యజమానులు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు ఇప్పటికీ బంటుమిల్లి మండలం లో పదిమంది షాపు లా లా అనుమతులు కై దరఖాస్తు చేసుకున్నారని ఇంకా ఎవరైనా ఉంటే నవంబరు ఒకటవ తేదీ లోపు దరఖాస్తును చేసుకోవచ్చని తాసిల్దార్ సూచించారు బంటుమిల్లి జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేయనున్న దీపావళి బాణాసంచా షాపుల స్థలాన్ని ఎం ఆర్ ఓ శనివారం పరిశీలించారు బంటుమిల్లి రెవెన్యూ ఇన్స్పెక్టర్ ప్రదీప్ బంటుమిల్లి ఎస్ఐ తాళం తిరుమల రావు అగ్నిమాపక శాఖ అధికారి గుమ్మడి వెంకటేశ్వరరావు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మున్సిపల్ కమిషనర్ మీద కేసు పెట్టడం పై ఆగ్రహం వ్యక్తం చేసిన కౌన్సిలర్ అచ్యుత శివప్రసాద్

సత్తెనపల్లి, అక్టోబరు 30 ప్రజాపాలన ప్రతినిధి: పట్టణంలో మున్సిపల్ కౌన్సిల్ సమావేశం లో 24 వ వార్డు వైసీపీ కౌన్సిలర్ అచ్యుత శివప్రసాద్ మాట్లాడుతూ డెంగ్యూ విషజ్వరాలు ఇతర ప్రజా సమస్యలు వుంటే అందరం కలిసి కట్టుగా... పని చేద్దామని కౌన్సిల్ సమావేశం లో 24 వ వార్డు కౌన్సిలర్ అచ్యుత శివ ప్రసాద్ పేర్కొన్నారు. అవుట్ ఫుట్ సర్వేలతో ప్రతి మూడు రోజుల కు ఒకసారి ఇంటింటికి తిరిగి డెంగ్యూ విష జ్వరాలు ఇతర సమస్యలు వుంటే సచివాలయం అధికారులు అడిగి తెలుసుకుంటున్నారు అని అచ్యుత శివ ప్రసాద్ అన్నారు. వ్యక్తిగత స్వార్థాల కోసం మున్సిపల్ కమిషనర్ మీద కేసు పెడతాం సరి కాదు అని ఆయన ఆగ్రహం వ్యక్తం అన్నారు. మున్సిపల్ కమిషనర్ చక్కగా పని చేస్తున్నారు. కౌన్సిలర్లు వార్డ్ లో సమస్యలు చెప్పగానే వెంటనే స్పందించి పనిచేస్తున్నారని అన్నారు. మున్సిపల్ చైర్మన్ తో మాట్లాడి నిధులు సేకరించి డెంగు, పారిశుద్ధ్యం అరికట్టడంలో సభ్యులందరూ ఏకం కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో కౌన్సిలర్లు మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.


స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

PAY BACK TO SOCIETY SNEHA CLUB — SNEHA MACS

గత 20 సం॥లు గా సమాజ మార్పుకోసం కంపెనీకి వచ్చే లాభాలను పేదప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ సోషల్ ఇంజనీరింగ్ చేస్తున్నాం.

SCHEDULE OF INTEREST RATES ON FIXED & R.D. ACCOUNTS

| Term | General | Senior Citizens |
|---|---|---|
| 180 Days - 1 Year | 7% | 7.5% |
| 1 Year - 2 Years | 8% | 8.5% |
| 2 Years - 3 Years | 9% | 9.5% |
| 3 Years - 5 Years | 10% | 10.5% |
| Above 5 Years | 11% | 11.5% |
| Savings Bank A/c | 5% | 5% |
| Recurring Deposit | 6% | 6.5% |

J.B. RAJU, IIS, vrs Ambassador
Dr. B.M. Vinod Kumar IFS Retd
Nerella Koteswara Rao DGM vrs BSNL
Dr. Guduri Seethamaha Lakshmi
M. Padma Sarma D.E. vrs BSNL
G. Kenny Bob
Dr. N. Venkateswarlu Principal Retd, Govt. Dental College
P.M. Raju. Chief Engineer, Retd
A. Punna Rao Chief Manager, Retd, Canara Bank
Arepally Rajendar DGM vrs, NTPC
S. Rama Krishna

Chairman : Dr. K. Siva Bhagya Rao, IRS vrs

CONTACT :
Hyderabad 76600 27682, 7842106355
Visakhapatnam 0891-2791205, 9246663046, 7660027696, 7660027664
Vijayawada 76600 27670, 900062111
Tirupathi 94400 77239
Bapatla 94403 20562
Ponnur 99089 91763
Cherukupalli 79958 56068
Karlapalem 76600 27676

H.No. 6-29/3/12, 3rd Floor, Daulat Plaza, Lakdikapul, Hyderabad - 500 004
E-mail : snehamacsltd@gmail.com

# ప్రజాపాలన

సంపాదకీయం

ఆదివారం 31, అక్టోబరు 2021


## వ్యూహకర్త వ్యాఖ్యలు

ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ ఇటీవల గోవాలో మాట్లాడుతూ బీజేపీని పొగడటం, రాహుల్ గాంధీకి చురకలు అంటించడం చాలామందిని ఆశ్చర్యపరిచింది. కాంగ్రెస్‌లో చేరుతానంటూ రాహుల్ చుట్టూ తిరిగిన పెద్దమనిషి ఇప్పుడు ఇలా నోరుపారేసుకోవడంతో ఇద్దరి మధ్యా సయోధ్య చెడినట్టేనని అనేకులు భావిస్తున్నారు. కాంగ్రెస్‌ను నాయకత్వస్థానంలో నిలబెట్టి బీజేపీకి వ్యతిరేకంగా నలుగురినీ కూడగట్టాలని అనుకుంటున్న ప్రశాంత్ కిశోర్‌కు రాహుల్ వైఖరి మరీ నిరాశ కలిగిస్తున్నదనీ, అందుకే ఘాటుగా మాట్లాడారనీ, అంతమాత్రాన వ్యవహారం చెడినట్టుకాదని మరికొందరు సర్దిచెబుతున్నారు. పశ్చిమబెంగాల్ ఎన్నికల్లో భీకరయుద్ధం చేసి, బీజేపీ దూకుడును తట్టుకొని నిలచిన తృణమూల్ కాంగ్రెస్, ఆ విజయోత్సాహంలో భాగంగా గోవాలో కాలూనిన విషయం తెలిసిందే. గోవా మాజీ ముఖ్యమంత్రి రాకతో ఆరంభమైన చేరికలు ఇప్పుడు క్రీడాకారుడు లియాండర్ పేస్ వరకూ విస్తరించింది. సార్వత్రిక ఎన్నికల్లోగా తృణమూల్‌ని జాతీయస్థాయి పార్టీ అనిపించడం మమతకు కావాలి. బీజేపీకి ప్రత్యామ్నాయం కాంగ్రెస్ కాదు, మేమే అన్న రీతిలో తృణమూల్ నాయకులు మాట్లాడుతున్న తరుణంలోనే, ఆ పార్టీ వ్యూహకర్త, మమతకు ఆప్తుడూ అయిన ప్రశాంత్ కిశోర్ ఈ విమర్శలు చేశారు. భారత రాజకీయాల్లో బీజేపీ దానంతటదే చెరిగిపోదనీ, నాలుగైదుదశాబ్దాలు దాని ప్రభావం నిక్షేపంగా ఉంటుందనీ, మోదీనీ బీజేపీనీ ప్రజలే విసిరిపారేస్తారన్న ఆలోచన సరైనది కాదని కిశోర్ అన్నారు. స్వాతంత్ర్యానంతరం కాంగ్రెస్ కొన్ని దశాబ్దాలు నిలిచినట్టే, ఇకపై బీజేపీ ఉంటుందనీ, మోదీ కూడా బలంగా ఉన్నారనీ చేసిన విశ్లేషణల్లో అవాస్తవాలేమీ లేవు. ఇదే మాట అమిత్ షా ఎప్పుడో చెప్పారనీ, ఇప్పుడు ప్రశాంత్ కిశోర్ కూడా ఒప్పుకున్నారని బీజేపీ నాయకులు వరుస ట్వీట్లతో వేడుక చేసుకున్నారు. ప్రజలే కూల్చేస్తారనుకుంటూ నిమ్మకునీరెత్తినట్టు ఉంటే విపక్షాలు ఎన్నటికీ అధికారంలోకి రావన్నది కిశోర్ భావన. నరేంద్రమోదీ బలం తెలుసుకోవడం, అర్థంచేసుకోవడం, ఆయన పాపులారిటీకి గల కారణాలను గుర్తించడం ద్వారా మాత్రమే ఆయన ఓటమికి మార్గం తెలుసుకోవచ్చునని కిశోర్ అంటున్నారు. ఈ మాటలన్నీ మమతని ఆకాశానికి ఎత్తడానికీ, ఆమె ఒక్కరే పోరాడుతున్నట్టుగా చిత్రీకరించడానికీ కిశోర్ అన్నారని కొందరి భావన. గతనెల భవానీపూర్ ఉపఎన్నికకు ముందు బీహార్ నుంచి ఆయన బెంగాల్‌కు తన ఓటును బదలాయించుకున్నప్పుడే కాంగ్రెస్‌తో తెగిపోయిందన్నారు. కానీ, ప్రశాంత్ కిశోర్ పెద్దగా ఆచితూచిమాట్లాడే మనిషి కాదు. బెంగాల్ ఎన్నికల మధ్యన ఆయన మోదీ దేశవ్యాప్తంగా పాపులర్ అన్నమాటలను బీజేపీ బాగా వాడుకుంది. కానీ, బీజేపీకి బెంగాల్‌లో వందసీట్లు కూడా రావన్నది ఆ తరువాత నిజమైంది. యూపీ, గోవా, పంజాబ్ ఎన్నికలు ముగిసిన తరువాతే ప్రశాంత్ కిశోర్ పార్టీ ప్రవేశం గురించి ఆలోచించాలని కాంగ్రెస్ అనుకోవడం, అందుకు ఆయన కూడా సరేననడం తెలిసిందే. అది జరిగినా లేకున్నా, బీజేపీ భక్తుడని ఆడిపోసుకోవడం కంటే ఆయన చేసిన వ్యాఖ్యలను సానుకూలంగా స్వీకరించడం కాంగ్రెస్ కు కచ్చితంగా ఉపకరిస్తుంది. పంజాబ్ లో కెప్టెన్ ను మార్చి దళితుడిని కూచోబెట్టి మంచి నిర్ణయం చేశారని సంతోషించేలోగా సిద్దూ దానినంతా నీరుగార్చేశాడు. ఆమ్ ఆద్మీ పార్టీ, తృణమూల్ వంటివి కాస్తంత దూకుడుగా నడుస్తుంటే కాంగ్రెస్ లో అటువంటి వైఖరి కనిపించడం లేదు. ఇటీవల కాంగ్రెస్ అధ్యక్షురాలు సోనియాగాంధీ పీసీసీ అధ్యక్షులతోనూ, ఏఐసీసీ కార్యదర్శులనూ ఉద్దేశించి మాట్లాడుతూ వ్యక్తిగత ప్రయోజనాలకోసం పాకులాడి పార్టీని దెబ్బతీయవద్దన్నారు. పార్టీ ఆశయాలు, ఆదర్శాలూ ప్రజలందరికీ చేరాలన్నారు. 2014 నుంచి పార్టీ ప్రాభవం దిగజారిపోవడం వెనుక అధినాయకత్వం పాత్ర ఏమీ లేదన్న రీతిలో ఆమె వ్యాఖ్యలు ఉన్నాయి. కశ్మీర్ సహా చాలా అంశాల్లో ఆ పార్టీ ఏ ఆదర్శానికి కట్టుబడిందో ఎవరికీ అర్థంకాదు. కార్యకర్తల బలం బాగా ఉన్న బీజేపీని ఎదుర్కోవాలంటే ప్రజాబలాన్ని ఎలా పెంచుకోవాలని అనుకుంటున్నదో తెలియదు. ప్రత్యక్షపోరాటాలు లేకుండా ట్విట్టర్ వార్ కు పరిమితమైతే మోదీని గద్దెదించాలన్న లక్ష్యం నెరవేరదని కాంగ్రెస్ గుర్తించడం అవసరం.

## చివురుటాకు

ముదురాకుని చూసి
చివురుటాకులు
వంకలు పెడుతూ
చంకలు బాదుకుంటున్నాయ్
పరిహసిస్తున్నాయి,
ఫక్కున నవ్వుతున్నాయ్!
ముదురాకుకు ముందే తెలుసు
వాడి రాలిపోవాల్సిన దాన్నేనని...
త్రుళ్లి పడే
చివురుటాకుకే తెలియదింకా
చేవ వీడిననాడు
నేల రాలక తప్పదని
ఇక్కడ ఏదీ శాశ్వతం కాదు
పట్టా లేదు
పట్టుకొని కూచోడానికి,
చట్టం లేదు
ఇక్కడుండిపోడానికి,
ఎవరిదైనా ఇచ్చట
మూన్నాళ్ళ ముచ్చటే.
ఎవరి పాత్రలో వారు
లీనమై మెలగాలి,
పిలుపొచ్చిందంటే
భూమిలో కలవాలి
ఉన్న నాళ్రోజులైనా
ఊరికింత అందించు నీ చెయ్యి
జన హృదయపు సీమలో
నిలచి పోయే
పని చెయ్యి
మూన్నాళ్ల ముచ్చటేనని
విర్రవీగుతు పోయి
హెచ్చులకు పోతే
ఊరి జనమంతా
ఉమ్మేసి పోయేరు.
ఊరి పొలిమేరల్లో
ఉప్పు పాతర వేసి
పీడ వదిలిందని
నీళ్లు వదిలేస్తారు.
మినహాయింపులు లేవు
రాజయిన, మంత్రయిన
రాజాధిరాజైనాజి
ఎవడైనా ఒక్కటే
ప్రకృతి బద్ధుడు వాడు
బుద్బుద ప్రాయుడు
వాడు.
అందరిలావాడు
అనుభవించేవాడు.

**బంగారు వి బి ఆచార్యులు**
**9849579569**

# కశ్మీర్‌లో విజేత న్యాయం!



కేంద్ర హోంమంత్రి అమిత్ షా తన జమ్మూకశ్మీర్ పర్యటనలో ఎవరి హృదయాలను చూరగొనలేదు, మనస్సును గెలుచుకోలేదు. రాజ్యాంగ ఉల్లంఘన, ప్రజాస్వామిక హక్కుల నిరాకరణను శాంతియుతంగా ప్రతిఘటించేలా ప్రజలను ఉక్కు సంకల్పులను చేయడంలో ఆయన నఫలమయ్యారు.కేంద్ర హోంమంత్రి అమిత్ షా కొద్దిరోజుల క్రితం 'కేంద్ర పాలిత ప్రాంతాల'యిన జమ్ము, కశ్మీర్‌లలో పర్యటించారు. అధికరణ 370ని రద్దు చేస్తూ కేంద్రప్రభుత్వం 2019 ఆగస్టు 5, 6 తేదీలలో వివాదగ్రస్త చట్టాలను తీసుకువచ్చిన అనంతరం కేంద్ర హోంమంత్రి పర్యటించడం ఇదే మొదటిసారి. లద్దాఖ్‌తో కూడిన జమ్మూ–కశ్మీర్ రాష్ట్రాన్ని రెండు ప్రాంతాలుగా విభజించి, వాటి ప్రతిపత్తిని కేంద్రపాలిత ప్రాంతాలుగా కుదించివేసేందుకు ఆ చట్టాలను తీసుకువచ్చారు. కేంద్రం నిర్ణయాలను ఆమోదిస్తూ పార్లమెంటు ఒక చట్టాన్ని ఆమోదించింది. ఆ రెండు కొత్త కేంద్రపాలిత ప్రాంతాల పాలనను కేంద్రం చాలావరకు లెఫ్టినెంట్ గవర్నర్లు, అధికారులకే వదిలివేసింది. చివరి గవర్నర్ సత్యపాల్ మాలిక్, జమ్మూ–కశ్మీర్ పునర్వ్యవస్థీకరణ చట్టం–2019 అమలులోకి వచ్చిన అక్టోబర్ 31, 2019 వరకు బాధ్యతల్లో కొనసాగారు. మొదటి లెఫ్టినెంట్ గవర్నర్‌గా సి.సి.ముర్ము 2020 ఆగస్టు 7 దాకా తొమ్మిది నెలల పాటు బాధ్యతలు నిర్వహించగా. ప్రస్తుత లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా ఒక ఏడాదికి పైగా ఆ పదవిలో ఉంటున్నారు. ఆ రెండు ప్రాంతాల పాలనాయంత్రాంగంలో నాయకత్వం బొత్తిగా కొరవడిన విషయం కేంద్ర హోంమంత్రి దృష్టికి తప్పక వచ్చి ఉంటుందని నేను భావిస్తున్నాను. అమిత్ షా పర్యటనకు ముందు, జమ్ము, కశ్మీర్‌లలో 'సాధారణ' పరిస్థితులు నెలకొని ఉన్నాయని ఆయనతో సహా పలువురు ప్రకటించారు. నిజంగా? అయితే ఈ వాస్తవాలను పరిగణనలోకి తీసుకోండి. షా పర్యటన సందర్భంగా ఆ కేంద్రపాలిత ప్రాంతాలలో 700 మందిని నిర్బంధంలోకి తీసుకున్నారు. వారిలో కొంతమందిని కఠినమైన 'ప్రజాభద్రతాచట్టం' (పిఎస్ఎ) కింద నిర్బంధించారు. కొంతమంది డెటెన్యూలను జమ్ము, కశ్మీర్ వెలుపలి ప్రాంతాలలోని జైళ్లకు తరలించారు. ఉగ్రవాద దాడులకు పాల్పడేందుకు కుట్ర చేస్తున్నారన్న అనుమానంతో 'జాతీయ దర్యాప్తు సంస్థ' (ఎన్ఐఏ) మరో 8 మందిని అరెస్ట్ చేసింది (అలా అరెస్ట్ చేసిన వ్యక్తుల సంఖ్య వీరితో 13కి పెరిగింది). హోంమంత్రి ప్రయాణించిన రహదారులలో కట్టుదిట్టమైన సైనిక భద్రతా ఏర్పాట్లు చేశారు. శ్రీనగర్‌లో వాహనాల రాకపోకలపై తీవ్ర ఆంక్షలు విధించారు. ద్విచక్ర వాహనదారులను నిశితంగా తనిఖీ చేశారు. అసలు ద్విచక్రవాహనదారులు రోడ్లపైకి రావడాన్నే నిషేధించారనే వార్తలు కూడా వెలువడ్డాయి. జమ్ము, కశ్మీర్‌లలో కర్ఫ్యూ, ఇంటర్నెట్‌పై ఆంక్షల విధింపును కేంద్ర హోంమంత్రి సమర్థించారు. 'ఆ ఆంక్షలు చాలామంది ప్రాణాలను రక్షించిన చేదు మాత్రలని' ఆయన అభివర్ణించారుబీ 2019 ఆగస్టు 5కు ముందు జమ్ము, కశ్మీర్ యువజనులు కేంద్రంలో ఆర్థిక, హోం మంత్రి కావాలని కలలు కనే పరిస్థితి ఉండేదేనా? అని అమిత్ షా ప్రశ్నించారు. 1989%--%90లోనే ముఫ్తీ మహమ్మద్ సయీద్ కేంద్ర హోంమంత్రిగా ఉన్నారన్న వాస్తవాన్ని ఆయన ఎలా విస్మరించారో మరి! 'ఉగ్రవాద కార్యకలాపాలు సమసిపోయాయని' అమిత్ షా అన్నారు. వాస్తవమేమిటి? 2014%--%21 సంవత్సరాల మధ్య కశ్మీర్‌లో ఉగ్రవాద దాడులలో 306 మంది పౌరులు, 523 మంది భద్రతా సిబ్బంది చనిపోయారని విశ్వసనీయమైన సమాచారాన్ని అందించే 'సౌత్ ఆసియా టెర్రరిజం పోర్టల్' పేర్కొంది. అదే కాలంలో 1428 మంది ఉగ్రవాదులు, మిలిటెంట్లు చనిపోయారని కూడా ఆ పోర్టల్ పేర్కొంది. గత రెండు సంవత్సరాలలో లేనంతగా ఈ అక్టోబర్‌లోనే ఉగ్రవాద హింసాకాండ తీవ్రస్థాయిలో పెచ్చరిల్లింది. కశ్మీర్‌లో తన పర్యటన చివరిరోజున అమిత్ షా తమ ప్రభుత్వ విధానాన్ని ప్రకటించారు. 'నేను, పాకిస్థాన్‌తో మాట్లాడాలని డాక్టర్ ఫరూఖ్ సాహెబ్ సూచించారు. కశ్మీర్ సమస్యలపై నేను ఎవరితోనన్నా మాట్లాడడం జరిగితే అది కశ్మీర్ ప్రజలు, కశ్మీరీ యువజనులతో మాత్రమే మాట్లాడతానుగానీ, మరెవ్వరితోనూ మాట్లాడను' అని స్పష్టం చేశారు.షా శ్రీనగర్‌లో ఏ రాజకీయ పార్టీ నాయకులనూ కలుసుకోలేదు. పైగా జమ్మూ%--%కశ్మీర్‌ను 'మూడు కుటుంబాలు' నాశనం చేశాయని నిందించారు. ప్రజలు ఎన్నుకున్న శాసనసభ ఏదీ లేదు. కనుక ఏ శాసనసభ్యుడితోనూ ఆయన భేటీ కాలేదు. ఏ పౌర సమాజ సంస్థా స్వచ్ఛందంగా ఆయన్ని కలుసుకోలేదు. ఎవరితోనూ మాట్లాడడానికి హోంమంత్రి సిద్ధంగా లేనప్పుడు ఆయనతో భేటీ అయ్యేందుకు ఎవరూ సుముఖంగా లేకపోవడంలో ఆశ్చర్యమేమీ లేదు. ముఖస్తుతికి అలవాటు పడిన బ్యూరోక్రాట్లతో మాత్రమే ఆయన సంభాషించడం జరిగింది. కశ్మీర్‌కు సంబంధించి నరేంద్ర మోదీ ప్రభుత్వ విధానం విజేత న్యాయంపై ఆధారపడి ఉందని స్పష్టమయింది. ఇదొక బాధాకరమైన వాస్తవం. కశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తిని రద్దు చేసేందుకు తొలుత ఒక రాజ్యాంగవిరుద్ధ బిల్లును రహస్యంగా రూపొందించారు, హడావిడిగా పార్లమెంటులో ప్రవేశపెట్టి ఆమోదింప చేసుకున్నారు. అధికారులందరూ కేంద్రానికి దాసోహమయ్యారు. కఠోరమైన ప్రజాభద్రత చట్టాన్ని తీసుకువచ్చారు. పౌరుల ప్రాథమిక హక్కులను పూర్తిగా అణచివేశారు. చట్టబద్ధ పాలన మృగ్యమైపోయింది. కేంద్ర పాలకులు తమకు అనుకూలంగా అసెంబ్లీ నియోజకవర్గాల పునర్విభజనకు పూనుకున్నారు. పాకిస్థాన్‌తో ఎటువంటి పరిస్థితులలోనూ చర్చలు జరిపే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ఇదేనా సాధారణ పరిస్థితి? ఇదేనా సుపరిపాలన? ఒక విషయం స్పష్టంగా కన్పిస్తోంది. ప్రస్తుత 'సాధారణ పరిస్థితి', 'పరిపాలన' జమ్మూ కశ్మీర్ లో రాజకీయ పరిష్కారానికి దోహదం చేయవు గాక చేయవు. అసలు జమ్మూ కశ్మీర్‌లో ఎలాంటి 'రాజకీయ' సమస్య లేదని మోదీ ప్రభుత్వం విశ్వసిస్తున్నదనేది స్పష్టం. ఒకవేళ ఏదైనా రాజకీయ సమస్య ఉన్నప్పటికీ అది అధికరణ 370రద్దుతో పరిష్కారమయిందని కూడా నిశ్చితంగా విశ్వసిస్తున్నది! కశ్మీర్ సమస్య పరిష్కారానికి అర్థవంతమైన చర్చలు జరగాలి. మోదీ ప్రభుత్వం అందుకు అనుగుణంగా వ్యవహరిస్తుందా? చరిత్ర, చారిత్రక యథార్థాలను అవహేళన చేస్తోంది. భారత్, పాకిస్థాన్‌ల మధ్య జరిగిన యుద్ధాలను విస్మరిస్తోంది. గతంలో చర్చల సందర్భంగా ఇచ్చిన హామీలను నిర్లక్ష్యం చేస్తోంది. ఆ చర్చల ఫలితాలను పరిగణనలోకి తీసుకోవడం లేదు. కశ్మీరీల రాజకీయ ఆకాంక్షలను ఉపేక్షిస్తోంది. అమాయక ప్రజలపై ప్రభుత్వ దమనకాండను కొట్టివేస్తోంది. కశ్మీర్ లోయలో అపరిమిత సంఖ్యలో భద్రతా దళాల మోహరింపు కొనసాగుతుందని అంగీకరించడం లేదు. చట్టబద్ధపాలన వికృతమవడం కొనసాగుతూనే ఉంది. మరి ఇటువంటి పరిస్థితుల్లో అర్థవంతమైన చర్చలు ఎలా సాధ్యమవుతాయి? అమిత్ షా తన జమ్మూకశ్మీర్ పర్యటనలో ఎవరి హృదయాలను చూరగొనలేదు, మనస్సును గెలుచుకోలేదు. రాజ్యాంగ ఉల్లంఘన, ప్రజాస్వామిక హక్కుల నిరాకరణను శాంతియుతంగా ప్రతిఘటించేలా ప్రజలను ఉక్కు సంకల్పులను చేయడంలో ఆయన సఫలమయ్యారు.

# ఎన్‌పిఆర్‌ను తాజాపరిచే ప్రక్రియ చేపట్టొద్దు

జాతీయ జనాభా రిజిస్టర్ (ఎన్‌పిఆర్)ను తాజా పరిచే ప్రక్రియ...2021 జనాభా లెక్కల ఎజెండా లోకి మళ్లీ వచ్చింది. 'హిందూ' (అక్టోబరు 27) పత్రికలో వచ్చిన వార్తా కథనం ప్రకారం, ఈ అప్‌డేషన్ (తాజా పరచడం)కు ఫారమ్‌ను కూడా జారీ చేశారు. అన్ని రాష్ట్రాల సెన్సస్ అధికారుల కోసం ఇచ్చిన హ్యాండ్‌బుక్‌లో భాగంగా ఈ ఫారమ్‌ను కూడా అందచేశారు. ఆగస్టు 18న ఆన్‌లైన్ వ్యవస్థ ద్వారా దీన్ని రూపొందించారు. రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా జిల్లా సెన్సస్ అధికారులకు అందచేసిన డాక్యుమెంట్‌లో ఈ ఫారమ్ వుంది. 2010లో మొదట సమాచారాన్ని సేకరించి, తర్వాత 2015లో ఆధునీకరించిన ఎన్‌పిఆర్ సమాచారాన్ని మళ్ళీ తాజా పరిచేందుకు కుటుంబ సభ్యులందరికి సంబంధించిన 14 ప్రామాణికాల వివరాలను సేకరిస్తారని 'హిందూ' కథనం పేర్కొంది. జనాభా లెక్కల మొదటి దశలో భాగంగా ఎన్ని ఇళ్ళు వున్నాయనే జాబితా తీస్తారు. ఎన్‌పిఆర్‌ను తాజా పరిచేందుకు ఇళ్ల లెక్కలను కూడా ఉపయోగిస్తారు. తొలుత, 2020 ఏప్రిల్ నుండి సెప్టెంబరు వరకు ఒకేసారి వీటిని నిర్వహించాలని నిర్ణయించారు. కానీ, కోవిడ్ కారణంగా ఇది నిరవధికంగా వాయిదా పడింది. అంటే దీనర్థం రాబోయే రోజుల్లో జనాభా లెక్కల మొదటి దశతో పాటు ఎన్‌పిఆర్ సర్వే కూడా మోడీ ప్రభుత్వం నిర్వహించనుందని స్పష్టమవుతోంది. ఇంటింటికి తిరిగి జరపాల్సిన సర్వే ఎప్పుడు చేపడతారనేది ఇంకా ప్రకటించాల్సి వుంది.ఎన్‌పిఆర్ ను తాజాపరచడానికి అభ్యంతరం ఎందుకు? 2019 డిసెంబరులో పార్లమెంట్‌లో ఆమోదం పొందిన పౌరసత్వ సవరణ చట్టానికి (సిఎఎ) వచ్చిన తీవ్ర వ్యతిరేకత గురించి...జాతీయ జనాభా రిజిస్టర్ (ఎన్‌పిఆర్), జాతీయ పౌరుల రిజిస్టర్ (ఎన్‌ఆర్‌సి) లకు దీనికి గల సంబంధం గురించి ఒక్కసారి పాత జ్ఞాపకాలను మళ్లీ గుర్తుకు తెచ్చుకోవడం అవసరం. సిఎఎ, ఎన్‌ఆర్‌సి లు ఒకదానితో ఒకటి ముడిపడి వున్నాయి. ఇవి రెండూ జంట చర్యలు. ఎన్‌ఆర్‌సి ని సన్నద్ధం చేయడం కోసం ఎన్‌పిఆర్ అనేది మొదటి దశగా వుంది. పౌరసత్వానికి గల నిర్వచనాన్ని మార్చడానికి మోడీ ప్రభుత్వం చేపట్టిన ప్రాజెక్టుకు ఈ మూడింటికి సంబంధం వుంది. హిందువులు, క్రైస్తవులు, సిక్కులు, బౌద్ధులు మాదిరిగా కాకుండా పొరుగు దేశాల నుండి ఎలాంటి సరైన పత్రాలు లేకుండా ముస్లింలు వచ్చినట్లైతే, వారిని పౌరసత్వం నుండి ప్రత్యేకంగా మినహాయించాలని సిఎఎ కోరుతోంది. తద్వారా పౌరసత్వానికి మతపరమైన ప్రామాణికతను ప్రవేశ పెట్టాలని చూస్తోంది. దేశంలో పౌరులుగా తమ హక్కులను వినియోగించుకుంటున్న ముస్లిం 'చొరబాటుదారుల'ను వదిలించుకోవడానికి ఎన్‌ఆర్‌సి ఉద్దేశించబడింది. సిఎఎ, ఎన్‌ఆర్‌సి మధ్య ఎలాంటి సంబంధం లేదంటూ తోసిపుచ్చడానికి కేంద్ర హోం మంత్రి అమిత్ షా, ఇతర ప్రభుత్వ అధికారులు ప్రయత్నిస్తున్నారు. పైగా ఎన్‌పిఆర్ కి ఎన్‌ఆర్‌సి తో ఎలాంటి సంబంధం లేదంటున్నారు. అమిత్ షా పార్లమెంట్‌లో చేసిన ప్రకటనల ద్వారా ఈ వాదనల్లోని అబద్ధం గురించి, హోం మంత్రిత్వ శాఖ నివేదికల ద్వారా ఎన్‌పిఆర్, ఎన్‌ఆర్‌సి మధ్య గల సంబంధం గురించి చాలా స్పష్టంగా బట్టబయలైంది. పౌరసత్వ చట్టం 1955కి సవరణ తీసుకురావడం ద్వారా జాతీయ పౌరుల రిజిస్టర్, జాతీయ జనాభా రిజిస్టర్ అనే భావనను ప్రవేశపెట్టారు. ఆ తర్వాత 2003లో వాజ్‌పేయి ప్రభుత్వం వీటికి అవసరమైన నిబంధనలను రూపొందించింది. జాతీయ జనాభా రిజిస్టర్‌ను పరిశీలించిన తర్వాత ఎన్‌ఆర్‌సి ఖరారు అవుతుందని ఆ నిబంధనలు చాలా స్పష్టంగా పేర్కొంటున్నాయి. ఎన్‌పిఆర్ అనేది ఎన్‌ఆర్‌సి మొదటి దశ అని హోం మంత్రిత్వ శాఖ చెబుతోంది. ఎన్‌పిఆర్ ప్రశ్నావళి సెన్సస్ అధికారులకు ఇచ్చిన హ్యాండ్‌బుక్‌లో చేర్చబడింది. గతేడాది ఖరారు చేసిన 14 ప్రామాణికాలు, ఈ ప్రశ్నావళి ఒకటే. వీటిల్లో తల్లిదండ్రులు పుట్టిన స్థలం, పుట్టిన తేదీలు, మాతృభాష, ఆధార్ కార్డు, పాస్‌పోర్ట్, ఓటర్ ఐడి కార్డు తదితర గుర్తింపు కార్డుల వంటివి ఇందులో వున్నాయి. స్థానికంగా జనాభా రిజిస్టర్‌ను రూపొందించేటపుడు తాలుకా స్థాయి అధికారి ఎవరినైనా సందేహాస్పదంగా నిర్ణయించగలిగేలా నిబంధనలు అవకాశం కల్పిస్తాయి. ఇటువంటి కేసులో, సదరు వ్యక్తి తాను భారత పౌరుడినేనని నిరూపించుకోవడానికి అవసరమైన రుజువులు చూపించాల్సి వుంటుంది.సిఎఎ కి వ్యతిరేకంగా తలెత్తిన ఉద్యమం ఎన్‌ఆర్‌సి కి కూడా విస్తరించింది. ఎందుకంటే ఈ రెండూ కూడా జంట చర్యలే. హిందుత్వ సిద్ధాంతం ఆధారంగా పౌరసత్వం నుండి ప్రజలను మినహాయించే లేదా తిరస్కరించే చర్యలే. ఎన్‌పిఆర్ ను తాజా పరిచేందుకు 2019 డిసెంబరులో కేంద్ర మంత్రివర్గం నిర్ణయించినపుడు ఇందుకోసం రూ.8500 కోట్లు మంజూరు చేసింది.సిపిఎం ఈ చర్యను తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. ఎన్‌ఆర్‌సి ని తమ రాష్ట్రాల్లో అమలు చేయబోమని ప్రకటించిన ముఖ్యమంత్రులందరికీ ఎన్‌పిఆర్ సర్వే క్రమాన్ని తమ రాష్ట్రాల్లో నిలిచిపోయేలా చర్యలు తీసుకోవాల్సిందిగా సిపిఎం విజ్ఞప్తి చేసింది. డిసెంబరు చివరి నాటికి, 13 మంది ముఖ్యమంత్రులు తమ రాష్ట్రాల్లో ఎన్‌ఆర్‌సి ని రూపొందించబోమని ప్రకటించారు. వారిలో కేరళ, పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రులు వున్నారు. తమ రాష్ట్రాల్లో ఎన్‌పిఆర్ ను తాజాపరిచే ప్రక్రియను నిర్వహించబోమని వారు చెప్పారు. వాస్తవానికి, ఎన్‌పిఆర్ ప్రక్రియను కేరళలో నిలిపివేస్తామని, కేవలం జనాభా లెక్కల ప్రక్రియ మాత్రమే చేపట్టబడుతుందని ప్రకటించడం ద్వారా కేరళ లోని ఎల్‌డిఎఫ్ ప్రభుత్వం ముందు వరసలో వుంది. అయితే ఆ తర్వాత కోవిడ్ కారణంగా మొత్తంగా ఈ వ్యవహారమంతా నిరవధికంగా వాయిదా పడడంతో ప్రజల దృష్టి నుండి ఈ విషయం పక్కకు మళ్ళింది. ఇప్పుడు, జనాభా లెక్కల మొదటి దశ సమయంలోనే ఎన్‌పిఆర్ ను తాజా పరుస్తారని స్పష్టమైంది.జాతీయ పౌరుల రిజిస్టర్‌ను రూపొందించే మొదటి దశ...విభజన, మినహాయింపు ప్రక్రియగా వుండే అవకాశమున్నందున ఇది జరగరాదు.

# సమర్ధవంతంగా విధులు నిర్వహించండి: గుంటూరు రేంజ్ డిఐజి త్రివిక్రమ





గుంటూరు, అక్టోబరు 30 ప్రజాపాలన ప్రతినిధి: పోలీసులు సమర్ధవంతంగా విధులు నిర్వహించాలని గుంటూరు రేంజ్ డి ఐ జి త్రివిక్రమ అన్నారు.గుంటూరు రూరల్ జిల్లా పరిధిలో వార్షిక తనిఖీలు నిర్వహించిన గుంటూరు రేంజి డీఐజీ .శనివారం గుంటూరు రూరల్ జిల్లా పరిధిలో వార్షిక తనిఖీలలో భాగముగా లిచిలకలూరిపేట మరియు నరసరావుపేట సర్కిల్‌లి కార్యాలయాలను సందర్శించిన గుంటూరు రేంజి డీఐజీ డా.%జవీ% త్రివిక్రమ ఐపీఎస్ ., లిగుంటూరు రూరల్ ఎస్పీ విశాల్ గున్ని ఐపీఎస్ .ఈ సందర్భముగా రేంజి డీఐజీ మరియు రూరల్ ఎస్పీ లకు పోలీస్ వారు గౌరవ వందనం సమర్పించి,పుష్ప గుచ్ఛాలను అందించారు.ప్రజలనే కాదు పర్యావరణాన్ని పరిరక్షిస్తాం....లి చిలకలూరిపేట రూరల్ ఇన్స్పెక్టర్ కార్యాలయ ఆవరణములో డీఐజీ మరియు రూరల్ ఎస్పీ లు మొక్కలు నాటి,నీరు పోసినారు. తదనంతరం చిలకలూరిపేట రూరల్ సర్కిల్ కార్యాలయములో వార్షిక తనిఖీలలో భాగముగా డీఐజీ పలు రికార్డులను, వాటి నిర్వహణ తీరును పరిశీలించి,లోటుపాట్లను సరిదిద్దుకోవలసినదిగా స్థానిక పోలీస్ అధికారులను ఆదేశించారు. వివిధ పెండింగ్ కేసుల వివరాలు తెలుసుకుని,వాటిని త్వరితగతిన పరిష్కరించాలని తెలిపారు. మన యొక్క పనితీరు మన కార్యాలయములోని పుస్తకాల నిర్వహణలోనే స్పష్టమవుతుందని, ఎప్పటికప్పుడు అన్ని పుస్తకాల వసులను(%=వఘశీతీస ఖజూూఖ్ఆశీఅ%) పూర్తిచేయాలని అదేశించినారు. అనంతరం చిలకలూరిపేట రూరల్ సర్కిల్ కార్యాలయములో స్థానిక గ్రామ/వార్డు మహిళా పోలీసులతో ఏర్పాటు చేసిన సమావేశములో గౌరవ డీఐజీ మరియు రూరల్ ఎస్పీ లు పాల్గొని,వారు నిర్వర్తిస్తున్న విధుల గురించి ఆరాతీశారు. డీఐజీ త్రివిక్రమ్ గ్రామ/వార్డు మహిళ పోలీసులతో మాట్లాడుతూ

శాఖ పరమైన పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించి పోలీస్ శాఖలో అంతర్భాగమైన గ్రామ/వార్డు మహిళ పోలీసులకు అభినందనలు తెలిపారు. పోలీస్ వారి వలే మీరు విధులు నిర్వర్తించడానికి సిద్ధంగా ఉండండి,మరి కొద్దీ రోజుల్లోనే మీకు పోలీస్ యూనిఫామ్ అందచేయబడుతుందని తెలిపారు. గ్రామ మరియు వార్డు స్థాయిల్లో చిట్టచివరి మహిళల మరియు చిన్నపిల్లల యొక్క సమస్యలను తెలుసుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం వారు ప్రతిష్టాత్మకంగా నియమించడం జరిగినదని,కావున ప్రతి ఒక్కరు బాధ్యతతో విధులు నిర్వర్తించాలని తెలిపారు. మీ దగ్గరకు వచ్చిన ప్రతి వ్యక్తి యొక్క సమస్యలను మానవత్వంతో ఆలకించి,వారి సమస్యలను స్థానిక పోలీస్ అధికారుల దృష్టికి తీసుకెళ్లి,వాటిని సత్వరవే పరిష్కరించాలని తెలిపారు.ప్రతి ఒక్కరు ఎంతో నిబద్ధతతో విధులు నిర్వర్తించి,పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురావలని తెలిపారు. నరసరావుపేట సబ్ డివిజనల్ పోలీస్ అధికారి కార్యాలయము తనిఖీ....

వార్షిక తనిఖీల్లో భాగముగా నరసరావుపేట డిఎస్పీ కార్యాలయమును సందర్శించిన గుంటూరు రేంజి డీఐజీ మరియు రూరల్ ఎస్పీ.డిఎస్పీ కార్యాలయములోని పలు రికార్డులను గౌరవ డీఐజీ తనిఖీ చేసి,ఆయా రికార్డుల నిర్వహణ గురించి స్థానిక పోలీస్ అధికారులకు పలు సూచనలు చేశారు. సబ్ డివిజన్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్లలో ఎప్పటికప్పుడు రికార్డులు సక్రమంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని డిఎస్పీ విజయ భాస్కర్ ని ఆదేశించారు. పోలీస్ స్టేషన్లకు వచ్చే ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని,ప్రతి ఒక్కరి పట్ల మానవత్వంతో వ్యవహరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ,నరసరావుపేట డీఎస్పీ విజయ భాస్కర్ ,సీఐలు సుబ్బారావు,రాజేశ్వరరావు, అశోక్ కుమార్, వెంకట్రావు,అచ్చయ్య లు,ఎస్సైలు పాల్గొన్నారు.



పశ్చిమ గోదావరి జిల్లా ద్వారకా తిరుమల శ్రీవారి సేవలో కుటుంబ సమేతంగా పాల్గొన్న హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సోమయాజులు

## ఈ శ్రమ కార్డుతో వలస కార్మికులకు భరోసా



పొన్నూరు, అక్టోబర్30 ప్రజా పాలన ప్రతినిధి:కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ఈ శ్రమ కార్డుతో వలసకార్మికులకు భరోసా ఉంటుందని పొన్నూరు కార్మిక శాఖ అధికారి సాయి జ్యోతి పేర్కొన్నారు.ఈ కార్డువల్లఏడాది పాటు ఉచిత ఇన్సూరెన్స్ ఉంటుందన్నారు.అలాగే సుదూర ప్రాంతాల్లో వెళ్లి పనులు చేసుకునే కార్మికులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు.ప్రభుత్వం అందించే పథకాల అర్హతగా ఈ కార్డులను పరిగణలోకి తీసుకుంటారన్నారు.కావున ప్రతి ఒక్కరూ పేరు నమోదు చేసుకోవాలన్నారు.

### 1న డిబిఎస్ కళాశాలకు యండమూరీ వీరేంద్రనాద్ రాక

కావలి, అక్టోబర్ 30 ప్రజాపాలన ప్రతినిధి : విద్యార్థులకు బంగారు భవిష్యత్తు అందించడమే లక్ష్యంగా విద్యను అందిస్తున్న డిబిఎస్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థుల కెరీర్ గైడెన్స్‌కు ప్రముఖ నవల రచయిత సినీ డైరెక్టర్ ఉపన్యాసకుడు యండమూరి వీరేంద్రనాధ్ నవంబర్ 1వ తేదీ సోమవారం డిబిఎస్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ యూత్‌కు అమూల్యమైన ప్రసంగాన్ని ఇవ్వనున్నారని కళాశాల సెక్రటరీ డాక్టర్ దామిశెట్టి బాల సురేష్ బాబు తెలిపారు.

## ములుకుదురు లో కిసాన్ గోస్టి కార్యక్రమం



పొన్నూరు, అక్టోబర్ 30ప్రజా పాలన ప్రతినిధి:మండల పరిధి ములుకుదురు గ్రామంలో శుక్రవారం కిసాన్ గోష్టి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పొన్నూరు వ్యవసాయ సబ్ డివిజన్ పరిధిలోని వ్యవసాయ అధికారులతో పాటు రైతులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ఏ డి ఏ సిహెచ్. తిరుమలాదేవి అధ్యక్షత వహించారు. జిల్లా వనరుల కేంద్రం డి డి ఎ .ఎం శివ కుమారి పాల్గొని మాట్లాడుతూ ప్రస్తుతం పై ర్ల యాజమాన్య పద్ధతులు, మొదలగునవి వివరించారు. మూల విత్తనం నుండి రైతులే స్వయంగా విత్తనశుద్ధి తయారు చేసుకోవడం, పంట లో వచ్చే చీడపీడల నివారణ సస్య రక్ష చర్యలు చేపట్టటం, ఖరీఫ్ మరియు రబీ సాగు విత్తనాల ఎంపిక మొదలగు అంశాలను రైతులతో చర్చించారు. అవసరం మేరకే రైతులు ఎరువులు, పురుగు మందులు వాడాలని దీనివల్ల సాగు ఖర్చులు తగ్గుతాయి అన్నారు. రైతు విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త గంగాదేవి మాట్లాడుతూ వివిధ రకాల జీవన ఎరువులు, జీవ సంబంధ పురుగు మందుల గురించి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పశు వైద్యులు టి ఆర్ కె ప్రసాద్ పశువులకు వచ్చే వ్యాధులు పై రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో లో ఏవో లు ,ఏ ఈవో లు, రైతులు పాల్గొన్నారు.

## ఏలూరు ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉంటా: ఆళ్లనాని



ఏలూరు, అక్టోబరు 30 ప్రజాపాలన ప్రతినిధి: శనివారం ఏలూరులోని 24వ డివిజన్ లో మల్టీ పర్పస్ కమ్యూనిటీ హాల్ ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీ మేరకు ఈ ప్రాంతంలోని ప్రజలందరికీ ఇళ్ల స్థలాలు మంజూరు చేయడం జరిగిందని, ఇల్లు నిర్మాణం కూడా చేయడం జరిగిందని ఆయన తెలిపారు .ఈ ప్రాంతంలో రోడ్లు, డ్రైనేజీలు నిర్మించడం జరిగిందని ఆయన తెలిపారు .ఈ ప్రాంత ప్రజల కోరిక మేరకు ఒక కమ్యూనిటీ హాల్ అవసరమని కోరగా కమ్యూనిటీ హాల్ మంజూరు చేసి 14 లక్షల రూపాయలతో శంకుస్థాపన చేయడం జరిగిందని అది నిర్మాణం పూర్తయి ఈరోజు ప్రారంభించడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ ప్రాంతం తమ్మిలేరు కాలువకు వరద ముంపు బారిన పడకుండా తమ్మిలేరు కాలువకు ప్రొటెక్షన్ వాల్ కూడా నిర్మాణం చేపట్టడం జరుగుతుందని ,తమ్మిలేరు రక్షణ గోడ కు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారు చేతుల మీదుగా 80 లక్షలతో శంకుస్థాపన చేయడం జరిగిందని వచ్చే వర్షాకాలం నాటికి రక్షణ గోడ నిర్మాణం పూర్తి చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ ప్రాంత ప్రజలకు ఎటువంటి సమస్య ఉన్నా స్థానిక కార్పొరేటర్ సాంబ ద్వారా సమస్యను నా దృష్టికి తీసుకువచ్చినట్ల ఐతే వెంటనే పరిష్కరించడం జరుగుతుంది అని ఆయన హామీ ఇచ్చారు .ఈ కార్యక్రమంలో నగర మేయర్ శ్రీమతి నూర్జహాన్ పెదబాబు, డిప్యూటీ మేయర్ లు గుడిదేశి శ్రీనివాస్, నుకపెయ్యి సుధీర్ బాబు, ఏఎంసీ చైర్మన్ మంచం మై బాబు, మెడికల్ బోర్డు మెంబెర్ డా. ప్రసాద్ ,రెడ్ క్రాస్ సంస్థ మాజీ అధ్యక్షులు యం. జయప్రకాష్ , నగర కమిషనర్ ఎమ్మార్వో చంద్రశేకర్, కో ఆప్షన్ సభ్యులు మున్నుల జాన్ గురునాథ్, కార్పొరేటర్లు సాంబా , యర్రంశెట్టి సుమన్, వైఎస్సార్సీపీ నాయకులు బలరాం,అనపునేనీ రవి కుమార్,నేర్సు చీరంజీవి,కిలాడీ దుర్గారావు, వైఎస్సార్సీపీ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు..

## రుద్రకోటలో న్యాయవిజ్ఞాన సదస్సు

కావలి, అక్టోబర్ 30 ప్రజాపాలన ప్రతినిధి : కావలి మండలంలోని రుద్రకోట గ్రామంలో ఉన్న హైస్కూలు నందు శనివారం మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయవాది పారలీగల్ వాలంటీర్ ఐ.సాయి ప్రసాద్ కొన్ని చట్టాలను అక్కడ ఉన్న బాల బాలికలకు చెప్పారు. ఈకార్యక్రమంలో డి.వేణుగోపాల్‌రెడ్డి, వాకా రమణారెడ్డి, స్కూలు టీచర్లు రాజేంద్ర, మురళీధర్, శీనయ్య, మనోహర్, రజనీ, రత్నపాప, న్యాయవాదులు బాలబాలికలు పాల్గొన్నారు.

## నందమూరి తారకరామారావు నూతన విగ్రహా ఆవిష్కరణ



నెల్లూరు, అక్టోబర్ 30 ప్రజాపాలన ప్రతినిధి :నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని కొత్త వెల్లంటి బస్టాండ్ సెంటర్లో ఎన్టీఆర్ నూతన విగ్రహాన్ని మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్, రాష్ట్ర కార్యదర్శి జెన్నీ రమణయ్య శనివారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి గారు మాట్లాడుతూరాష్ట్ర వ్యాప్తంగా దాడులు జరుగుతున్న ఈ తరుణంలో ధైర్యంగా ముందుకు వచ్చి నందమూరి తారకరామారావు గారి విగ్రహాన్ని ఏర్పాటు చేసిన వారికి చేతులెత్తి నమస్కరిస్తున్నానని తెలిపారు. పేదలకు రేషన్ కార్డ్ వ్యవస్థను తీసుకొచ్చి రూపాయికే కిలో బియ్యం అందించిన గొప్ప వ్యక్తి నందమూరి తారకరామారావు అని తెలిపారు. మహిళలకు ఆస్తిలో సమాన హక్కు, మాండలిక వ్యవస్థ ఇలాంటి ఎన్నో కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిన మహోన్నత వ్యక్తి నందమూరి తారక రామారావు తెలిపారు. కో ఆపరేటివ్ బ్యాంక్ లలో 12 శాతం ఉన్న వడ్డీని 5 శాతానికి తగ్గించిన మహానుభావుడు అన్న నందమూరి తారకరామారావు తెలిపారు. అబ్దుల్ అజీజ్ గారు మాట్లాడుతూతెలుగుజాతి కి గొప్ప కీర్తి ప్రతిష్టలు తెచ్చిపెట్టిన మహోన్నత వ్యక్తి నందమూరి తారకరామారావు అని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎన్టీఆర్ గారి విగ్రహాలను తొలగించాలని వైకాపా నాయకులు కుట్రలు పన్నుతుంటే, కొత్త వెళ్ళంటి గ్రామంలో స్థలాన్ని కొని, నూతన విగ్రహాన్ని ఏర్పాటు చేయడం గొప్ప విషయం అని తెలిపారు. పై కార్యక్రమంలో సారంగం గున్నయ్యా, జలదంకీ సుధాకర్, సాబీర్ ఖాన్, అనంత రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, ఆదిత్య రెడ్డి, కృష్ణా రెడ్డి, జనపాల వెంకటరమణారెడ్డి, భాస్కర్, నరసయ్య, శ్రీనివాసులు, రామ్మోహన్ రెడ్డి, సింహాద్రి, రామా నాయుడు, ఏర్రయ్య, రమణమ్మ పాల్గొన్నారు.

## పాఠశాలలను తనిఖీ చేసిన ఎంపీటీసీ పే పేటి వీరబాబు



బంటుమిల్లి ప్రజా పాలన ప్రతినిధి అక్టోబర్ 30 బంటుమిల్లి మండలం మల్లేశ్వరం ఎంపిటిసి వీరబాబు శనివారం నారాయణపురం ఎలిమెంటరీ పాఠశాలను తనిఖీ చేశారు పాఠశాల పరిసరాల పరిశుభ్రత విద్యార్థుల సంఖ్య ను మధ్యాహ్న భోజనం మెనూ తదితర వివరాలను ఆయన అడిగి తెలుసుకున్నారు 38 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు అని ఇద్దరూ ఉపాధ్యాయులు ఉండాల్సి ఉండగా ఒక్కరే ఉంటున్నారని ఉపాధ్యాయుడు ఎంపీటీసీ వీరబాబు దృష్టికి తీసుకువచ్చారు మధ్యాహ్న భోజనం రుచి చూసి సంతృప్తి వ్యక్తం చేశారు నాడు నేడు లో జరిగిన అభివృద్ధి పనులను ఆయన పరిశీలించి పాఠశాల యొక్క రూపురేఖలు బాగున్నాయని జగన్మోహన్ రెడ్డి కార్పోరేట్ పాఠశాల కంటే ప్రభుత్వ పాఠశాలలో సదుపాయాలు ఉంటాయని అనడానికి ఈ పాఠశాల నిదర్శనమని అన్నారు అనంతరం అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించరూ అంగన్వాడీ కార్యకర్త లేకపోవడం తో ఆయా ను వివరాలు అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో మండల బీసీ సెల్ అధ్యక్షుడు బొమ్మిడి నాగార్జున తదితరులు పాల్గొన్నారు



## జగన్‌మోహన్‌రెడ్డి నిర్ణయం చారిత్రాత్మకం : అమరా యాదగిరి గుప్తా





కావలి, అక్టోబర్ 30 ప్రజాపాలన ప్రతినిధి: ఆర్యవైశ్యులకు సంబంధించిన సత్రాలు, అన్నదాన సత్రాలు వారికే చెందేటట్లు మంత్రిమండలి సమావేశంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తీసుకున్న నిర్ణయం చరిత్రలో నిలిచిపోతుందని ఆర్యవైశ్య కార్యవర్గ సభ్యులు అమర యాదగిరి గుప్తా తెలిపారు. శనివారం కావలి పట్టణంలో రాష్ట్ర ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ద్వారక ఆదేశాల మేరకు జగన్ మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా అమరా యాదగిరి గుప్తా మాట్లాడుతూ ఆర్య వైశ్యులకు సంబంధించి ఆర్యవైశ్య సత్రాలు,అన్నదానసత్రాలు, సేవా సంస్థలు, వారి ఆస్తుల తాలుకా మొత్తం ప్రభుత్వ ఆధీనంలో నుండి మంచి మనసు తో సీఎం జగన్ మోహన్ రెడ్డి ఆర్యవైశ్యులకే చెందేటట్లు మంత్రి మండలి సమావేశం లో తీసుకున్న నిర్ణయం ఆర్యవైశ్యుల మనస్సులో నిలిచిపోతుందని చెప్పారు. మన నెల్లూరు జిల్లాను శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా గా రాజశేఖర్ రెడ్డి గారు ప్రకటించటం, ఇప్పుడు ఆయన తనయుడు జగన్ మోహన్ రెడ్డి సుమారు గా 200 కోట్లు రూపాయల ఆర్య వైశ్యులు ఆస్తులను వారికే చెందేటట్లు చారిత్మక నిర్ణయం తీసుకొని, చరిత్ర సృష్టించాడు అని,వైశ్యుల పట్ల అంకితభావంతో పనిచేసే వ్యక్తి జగన్ మోహన్ రెడ్డి అని,అలాగే మన ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి కూడా ఆర్య వైశ్యులు అంటే ఎంతో అభిమానం చూపిస్తారని, కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఈ సందర్భంగా పలువురు ఆర్యవైశ్య సంఘ నాయకులు కావలి మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కనమర్లపూడి వెంకటనారాయణ,కావలి మండల డివిజనల్ అధ్యక్షులు డాక్టర్ మనోహర్ బాబు ,కావలి మండల అధ్యక్షులు మామిడి రామకృష్ణ రావు ,జిల్లా రూరల్ ఉపాధ్యక్షులు తిరువీధి ప్రసాద్ పాల్గొన్నారు.

## కొవ్వూరు కమీషనర్ గా కావలి వాసి



కావలి అక్టోబర్ 30 ప్రజాపాలన ప్రతినిధి :కావలి వాసి తేళ్ల రవికుమార్ కొవ్వూరు కమీషనర్ గా బాధ్యతలు చేపట్టారు. కావలి క్రిష్టియన్ పేటకు చెందిన రవికుమార్ గతంలో కావలి, నెల్లూరు , గూడూరు లలో శానిటరీ అధికారిగా విధులు నిర్వహించారు. పదోన్నతి మీద ధర్మవరం కమీషనర్ గా గత రెండు సంవత్సరాలుగా పనిచేసి అక్కడి యమ్మెల్యే కేతిరెడ్డి నుంచి ప్రశంసలు అందుకున్న రవికుమార్ బదిలీ మీద గురువారం కొవ్వూరు కమీషనర్ గా బాధ్యతలు చేపట్టారు.

# కులగణనకు పెరుగుతున్న డిమాండ్

దేశంలో జనగణనకు శతాబ్దన్నరకు పైగానే చరిత్ర ఉన్నది. పన్నుల వసూళ్ల కొరకు బ్రిటిష్ వాళ్లు జనాభా లెక్కల సేకరణను 1866లో మొదలు పెట్టారు. వాళ్ల ప్రయోజనాల కోసమే అయినా కులాలవారీ జనగణన పద్ధతిని 1931 వరకు కొనసాగించారు. జనాభా లెక్కల్లో కులాల లెక్కింపు చివరి సారిగా అప్పుడే జరిగింది. దేశంలో వివిధ రకాల సామాజిక శ్రేణుల సంక్షేమం కోసం అమలవుతున్న పథకాలు, రాజ్యాంగ నిర్మాణాంతరం అమలవుతున్న రిజర్వేషన్లు గత 90 ఏళ్లనాటి కులాల డేటా ప్రాతిపదికనే అమలవుతున్నవి. దీనికి షెడ్యూల్డ్, కులాల్డ్ తెగల గణన మినహాయింపు, వారికి జనాభా ఆధారంగా రిజర్వేషన్లు అమలు జరపాలన్న రాజ్యాంగ నియమావళిని అనుసరించి వారి జనగణన జరుగుతున్నది. అయితే బిసి కులాల జనగణన చేయుకూడదన్ననిబంధనలు రాజ్యాంగంలో ఏమీ లేవు.దేశంలో 1931 నాటి లెక్కల ఆధారంగానే బిసి కులాలు 62 శాతం పైగా ఉన్నట్టు మండల్ కమిషన్ తేల్చింది. అసలు జనాభా లెక్కలు అంటే యాంత్రికంగా మనుషులను నిలబెట్టి తలలు లెక్కించడం కాదు. మొత్తం ఒక దేశ మానవ వనరుల నిర్ధారణ. దేశ రాజకీయ, ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక చిత్రణ. మానవ వనరులకు, వసతులకు మధ్య సమతూకం సాధించడానికి ఉపయుక్తమైన గొప్ప ప్రాతిపదికను జనగణన కార్యం ఏర్పరుస్తుంది. దేశంలో (ప్రతి పదేళ్లకు ఓ సారి జరిగే ఈ బృహత్తర కార్యక్రమానికి పాలనాపరమైన సుదీర్ఘ కసరత్తే ఉంటుంది. ఓ సంవత్సరం ముందే ఈ గణనకు సమాయత్తం కావాల్సి ఉన్నప్పటికీ ప్రపంచాన్ని ఉక్కిరిబిక్కిరి చేస్తున్న కరోనా ఉప్రదవం వల్ల ఈ సారి జనగణన ఓ సంవత్సరం పైగానే అనివార్యంగా ఆలస్యమైంది. అయితే ఆలస్యమే ఈసారి జనాభా లెక్కల ప్రత్యేకత కాదు.దేశ వ్యాప్తంగా కులాల ఆధారంగా జనగణన చేయాలనే డిమాండ్ ఊపందుకుంది. నిజానికి కులపరమైన గణాంకాలు సేకరించడానికి జనాభా సేకరణ పత్రంలోనే మరికొన్ని అంశాలు అదనంగా చేరిస్తే చాలు. ప్రభుత్వాలు ఆపని చేయలేక, వనరులు, యంత్రాం గం లేక కాదు గానీ గుట్టలు గుట్టలుగా వచ్చిపడిన ఆ సమాచారాన్ని క్రోడీకరించి ప్రజాక్షేతంలో బహిరంగ పర్చడానికే జంకుతున్నది. ఈ జంకుకు కారణాలు ఆ పనిలో ఇమిడి ఉన్న సంక్లిష్టత వల్ల కూడా కాదు. అనేక పార్టీలు, సామాజిక సంఘాలు కుల ఆధారిత జనగణనను తీవ్రంగా డిమాండ్ చేస్తున్నాయి. కులాలవారీ జనగణన చేయడానికి బిజెపి 2011 నాటి జనాభా లెక్కల సందర్భంలో బలంగా డిమాండ్ చేసి 2018లో అంగీకరించింది. కానీ తన ప్రభుత్వమే ఆ పని చేయాల్సి రావడాన్ని ఆహ్వానించలేకపోతుంది. సుప్రీంకోర్టుకు కేంద్ర ప్రభుత్వం సమర్పించిన అఫిడవిట్ లో పాలనాపరమైన చిక్కులు, సంక్లిష్టత ఎక్కువగా ఉంటుందని, కులగణన వివరాలు బయటికి చెప్పడం సున్నితమైన అంశమని చెబుతుంది. ఈ వాదనలో పాలనాపరమైన అంశాలను బయటికి చెప్పినా ఇవేవీ అసలు కారణాలు కావని రాజ్యాంగం పట్ల, సామాజిక న్యాయం భావన పట్ల, బిజెపి వైఖరి చూస్తే అర్థమవుతుంది. సంఘ్ పరివార్ అఖండ హిందూ భారత్ లక్ష్యానికి అనుగుణంగా రాజకీయ యంత్రాంగాన్ని నడుపుతున్న బిజెపి చెబుతున్నవన్నీ సాకులు మాత్రమే. కులగణన కులాన్ని మరింత వ్యవస్థీకృతం చేసి స్థిర పరుస్తుందని ఏదో కుల నిర్మూలన ఎజెండాను భుజాన వేసుకున్న స్థాయిలో మాట్లాడుతున్నారు. సామాజిక సత్యాలను దాయాలనడం ఏ ప్రయోజనాలనూ నెరవేర్చదు. కులాల ఆధారంగా జనాభా లెక్కలు జరిగితే రిజర్వేషన్ల పరిధిని 50 శాతానికి పైగా పెంచాలనే డిమాండ్ ఉధృతమవుతుంది. విద్య, ఉపాధి, రాజకీయ అవకాశాల్లో మరింత ప్రాతినిధ్యం, పట్టుకోసం డిమాండ్ పెరుగుతుందనే అక్కసు కూడా ఈ కులగణన వ్యతిరేకత వెనుక ఉన్నది. ఈ దేశబహుజనుల తమ జీవుల సమస్తం అయిన ఈ సంపద పైన యాజమాన్యం ఎక్కడ చేజారిపోతుందో అన్న భయం కూడా ఈ డిమాండ్‌ను అడ్డుకుంటున్నది.2020 వ సంవత్సరంలో ఆక్స్‌ఫామ్ సంస్థ అందించిన నివేదిక ప్రకారం దేశ జనాభాలో 10 శాతం దగ్గర 74.3 శాతం సంపద, 40 శాతం జనాభా దగ్గర 22.9 శాతం మరో 50 శాతం జనాభాకి కేవలం 2.8 శాతం సంపద మాత్రమే ఉన్నది. పైన పేర్కొన్న పది శాతం జనాభా ఎవరో ఇట్టే అర్థమైపోతుంది. 1961 నుండి 2012 కాలం లో భారతదేశంలో సంపద, అసమానతలు, వర్గం, కులం గురించి ప్రపంచ అసమానతల డేటా పత్రం నుండి పరిగణనలోకి తీసుకుంటే సగటు గృహ ఆదాయం 1,193,222 రూపాయలు. దీనిలో ఉన్నత వర్గాల ఆదాయం 48 శాతం, ఇది జాతీయ సగటు కంటే అధికం. ఉన్నత వర్గాలది 46 శాతం అయితే షెడ్యూల్డ్ కులాల, తెగల వాటా 21 శాతం, 34 శాతంగా తేలింది. ఇది జాతీయ సగటు కంటే చాలా తక్కువ. ఇక ఒబిసిల ఆదాయం కేవలం 8 శాతం మాత్రమే. ఇక సంపద పైన యాజమాన్యం తీసుకుంటే బ్రాహ్మణులు 50 శాతం, రాజపుత్‌లు 31 శాతం, బనియాలు 44 శాతం, కాయస్తులు 57 శాతం సంపదతో ఈ వర్గాలో అత్యంత సంపన్నులుగా ఉన్నారు.ఉన్నత కులాలుగా ఉన్న వారి ఆదాయం 39 శాతం నుండి 41 శాతం అంటే 14 నుండి 18 శాతం పెరిగింది. దీనిని బట్టి సంపద అంతా ఏ ఏ కులాల మధ్య కేంద్రీకృతమై ఉందో అర్థం చేసుకోవచ్చు. 2018లో సావిత్రి ఫూలే యూనివర్సిటీ, పుణె, జెఎన్‌యు, దళిత్ స్టడీస్ సంస్థ జరిపిన సంపద, యాజమాన్యం, అసమానత, సామాజికపరమైన అధ్యయనంలో ఇలాంటి నిజాలే బయటపడ్డాయి.41 శాతం ఆదాయం ఉన్నత కులాల చేతుల్లో 31 శాతం ఒబిసిలు, 3.7 శాతం షెడ్యూల్డ్ కులాలు, 7.6 శాతం షెడ్యూల్డ్ తెగల చేతుల్లో సంపద ఉన్నట్టు తేలింది. ఇంతటి అసమానతలు ఇప్పటికీ ప్రబలంగా ఉన్నప్పుడు, వాటిని పూరించి, సామాజిక వికాసం పెంచాల్సిన సందర్భంలో కూడా సరైన కుల జనాభా గణన జరగకుండా నిర్దిష్ట చర్యలు చేపట్టడం అసాధ్యం. ఓ వైపు ఒబిసిని ప్రధానిని చేశామని గొప్పగా చెప్పుకుంటున్న బిజెపి అదే ఒబిసిల లెక్కలు వద్దంటున్నది.

# ఐదు రెట్లు పెరిగిన రేటు

హైద్రాబాద్, అక్టోబరు 30 ప్రజాపాలన ప్రతినిధి: ఇటీవల కురిసిన వర్షాలకు ఉల్లిపంట భారీగా దెబ్బతింది. మన రాష్ట్రంలో వానాకాలం పంట పూర్తిగా పోగా.. మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, కర్నాటక, గుజరాత్‌తో పాటు ఏపీలోని కర్నూల్ జిల్లాలో 50% క్రాప్ లాస్ అయ్యింది. దీంతో రాష్ట్రానికి రావాల్సిన ఉల్లి దిగుమతి పడిపోయింది. దీంతో ఉల్లి రేట్లపై ప్రభావం పడుతోంది. క్రాప్ తీసేసి మళ్లీ వేస్తుండడంతో మరో 3 నెలల పాటు ఉల్లి ధరలు తగ్గే పరిస్థితి లేదని మార్కెటింగ్ వర్గాలు చెబుతున్నాయి.మన రాష్ట్రంలోని తాండూరు, నారాయణఖేడ్, కొల్లాపూర్, అలంపూర్, నల్గొండ తదితర ప్రాంతాల్లో ఈ సీజన్‌లో ఉల్లి దాదాపు దెబ్బతిన్నది. పంట 30% చేతికందిందని, ఉన్న పంటను స్థానికంగానే అమ్ముకున్నట్టు రైతులు చెబుతున్నారు. వాస్తవానికి రాష్ట్రంలో



పండే ఉల్లి అక్టోబర్, నవంబర్ నెలల్లోనే వస్తుంది. అయితే చాలావరకు పంట నష్టపోవడంతో ఉల్లి దిగుబడిపై ఎఫెక్ట్ పడింది. ఒక వైపు వినియోగదారులు కొనుక్కునేందుకు ఇబ్బందులు పడుతుంటే.. పంట అమ్ముకునే రైతుకు ఫలితం దక్కడం లేదని, దళారులే బాగుపడుతున్నారనే విమర్శలు వస్తున్నాయి.మహారాష్ట్రలోని నాసిక్, ఏపీలోని కర్నూల్, మన రాష్ట్రంలోని గద్వాల, మహబూబ్‌నగర్ ప్రాంతాల నుంచి ఉల్లి దిగుమతులు వస్తుంటాయి. రోజుకు 70 నుంచి 100 లారీల వరకు వచ్చే ఉల్లి గురువారం 35 లారీల లోడ్లు మాత్రమే వచ్చాయి. అదీ నాసిక్, కర్నూల్ నుంచి 5,567 క్వింటాళ్ల పాత ఉల్లిగడ్డలే.దిగుమతులు తగ్గి ఉల్లి ధరలు పెరగడంతో రాష్ట్ర మార్కెటింగ్ శాఖ కేంద్ర ప్రభుత్వ సంస్థ నాఫెడ్‌ను ఆశ్రయించింది. 500 టన్నుల ఇండెంట్ పెట్టగా మొదటి విడతగా 100 టన్నులను సప్లయ్ చేసింది. దీంతో హైదరాబాద్ సిటీలోని 11 రైతు బజార్లలో ఒక్కో వినియోగదారునికి కిలో రూ.35 చొప్పున అందిస్తున్నట్టు మార్కెటింగ్ శాఖ డైరెక్టర్ లక్ష్మీబాయి తెలిపారు.హైదరాబాద్‌లోని మలక్‌పేట్ హోల్‌సేల్ మార్కెట్‌లో ఉల్లి గరిష్ఠ ధర రూ.65 ఉండగా.. బహిరంగ మార్కెట్‌లో కిలో రూ.80కి పైగా అమ్ముతున్నారు. గత రెండు నెలల కిందట ధరలతో పోలిస్తే ఐదారు రెట్లు అధిక ధరలకు అమ్ముతున్నారు. డిమాండ్‌కు తగిన సరఫరా లేకపోవడంతో ధరలు పెరుగుతున్నాయని మార్కెటింగ్ వర్గాలు వెల్లడిస్తున్నాయి. గత ఆగస్టులో ఉల్లికి రేటు లేక హోల్‌సేల్ మార్కెట్‌లో రూ.5 నుంచి రూ.9లోపే అమ్మారు. సెప్టెంబరులో హోల్‌సేల్ లో రూ.25 నుంచి 35 వరకు విక్రయించారు. అక్టోబర్‌లో రూ.65 నుంచి రూ.100 వరకు పలుకుతోంది.

# మోటార్‌సైకిల్‌పై ప్రయాణించిన రాహుల్

పనజి,అక్టోబరు 30 ప్రజాపాలన ప్రతినిధి: ప్రజలతో రాజకీయ నేతలు సన్నిహిత సంబంధాలు ఎలా నెరపాలి? నేరుగా వారికి వద్దకే వెళ్లి కలవాలంటే ఏమి చేయాలి?. కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ఇందుకు ఒక ఉదాహరణగా నిలిచారు. గోవా అసెంబ్లీ ఎన్నికలు వచ్చే ఏడాది జరుగనున్న నేపథ్యంలో రాహుల్ గాంధీ శనివారంనాడు గోవాలో




పర్యటించారు. నేరుగా మత్స్యకారులు నివసించే గ్రామానికే వెళ్లి వారిని పలకరించారు. పనజిలోని బాంబోలిమ్ నుంచి ఆజాద్ మైదాన్ వరకూ ఆయన మోటార్‌సైకిల్ టాక్సీ ఎక్కారు. ఒక సాధారణ పౌరుడిలా మోటార్‌సైకిల్ టాక్సీపై వెనుక సీటులో కూర్చుని పరిసరాలను చూసుకుంటూ ప్రయాణం సాగించారు. గోవాలో పోల్ సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో రాహుల్ అక్కడ పర్యటించడం ఇదే మొదటిసారి.

గోవాను 'కోల్ హబ్' కానీయం...

గోవాను ఎటువంటి పరిస్థితుల్లోనూ 'కోల్ హబ్' కానీయమని, పర్యావరణ పరిరక్షణ, మత్స్యకారుల ప్రయోజనాల పరిరక్షణకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని రాహుల్ ఈ సందర్భంగా వెల్సావో గ్రామంలో జాలర్లతో మాట్లాడుతూ అన్నారు. పర్యావరణానికి పెట్టింది పేరు గోవా అని, దానిని ఎలాగైనా కాపాడాల్సిందేనని పేర్కొన్నారు. ప్రజాభిప్రాయానికి అనుగుణంగానే పార్టీ ఎన్నికల మేనిఫెస్టో ఉంటుందని, విశ్వసనీయతకు తాము పెద్దపీట వేస్తామని, ఏది చెప్పామో అదే ఆచరణలో చూపిస్తామని అన్నారు. ఒక కుటుంబ సభ్యుడిగా తనను ఆదరించాలని, మత్స్యకారులు, ప్రజల మనోభావాలను స్వయంగా తెలుసుకునేందుకే తాను వచ్చానని చెప్పారు

# రామాలయం ఎందుకు అని అడిగినవాళ్ళే పూజలు చేస్తున్నారు : అనురాగ్ ఠాకూర్

అయోధ్య అక్టోబరు 30 ప్రజాపాలన ప్రతినిధి: రామాలయం అవసరం ఏముందని ప్రశ్నించినవాళ్ళే ఇప్పుడు అక్కడ పూజలు చేస్తున్నారని కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్ అన్నారు. రామాలయాన్ని నిర్మిస్తామని తాము ఇచ్చిన హామీని నెరవేర్చామని చెప్పారు. ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వాన్ని ప్రక్షాళన చేశారని శనివారం ఓ వార్తా సంస్థతో మాట్లాడుతూ చెప్పారు. రామాలయాన్ని నిర్మిస్తామని తాము ప్రజలకు హామీ ఇచ్చామని,



దానిని నెరవేర్చామని చెప్పారు. రామాలయం అవసరం ఏముందని గతంలో ప్రశ్నించినవాళ్ళు ఇప్పుడు అక్కడ పూజలు చేస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వాన్ని ప్రక్షాళన చేశారని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం అవినీతి రహితంగా నడుస్తోందన్నారు. రాష్ట్రంలో గూండారాజ్‌ను అంతం చేశారన్నారు. రానున్న శాసన సభ ఎన్నికల్లో బీజేపీ విజయం తథ్యమని చెప్పారు. ఉత్తర ప్రదేశ్‌లో మొత్తం 403 శాసన సభ నియోజకవర్గాలు ఉన్నాయి. శాసన సభ ఎన్నికలు వచ్చే ఏడాది ప్రారంభంలో జరుగుతాయి. 2017లో జరిగిన శాసన సభ ఎన్నికల్లో బీజేపీకి 39.67 శాతం ఓట్లు, 312 స్థానాలు లభించాయి.

## నేడు పునీత్ అంత్యక్రియలు: సీఎం బొమ్మై

బెంగళూరు,అక్టోబరు 30 ప్రజాపాలన ప్రతినిధి: పునీత్ రాజ్‌కుమార్‌కు కడసారిగా నివాళులర్పించేందుకు వేలాదిగా అభిమానులు, సినీ, రాజకీయ, ఇతర రంగాల ప్రముఖులు తరలి వస్తుండటంతో ఆయన అంత్యక్రియలను ఆదివారంనాడు జరిపేందుకు కుటుంబ సభ్యులు నిర్ణయించారు. ఈ విషయాన్ని కర్ణాటక ముఖ్యమంత్రి బసవరాజ్ బొమ్మై తెలిపారు. కంఠీరవ స్టేడియంలో ప్రజా సందర్శనార్థం పునీత్ భౌతికకాయాన్ని ఉంచడంతో స్టేడియం జనసంద్రమైంది. తెలుగు పరిశ్రమకు చెందిన పలువురు ప్రముఖులు సైతం పునీత్‌కు నివాళులర్పిస్తూ భావోద్వేగానికి లోనయ్యారు. భారీగా అభిమానులు తరలి వస్తున్నందున ఆదివారం ఉదయం వరకూ వారిని అనుమతిస్తామని, ప్రజలంతా సహకరించి, ప్రశాంతంగా ఉండాలని ముఖ్యమంత్రి బొమ్మై విజ్ఞప్తి చేశారు. పునీత్ రాజ్‌కుమార్ కుమార్తె ధృతి రాజ్‌కుమార్ అమెరికా నుంచి ఢిల్లీ చేరుకున్నారనీ, సాయంత్రం 5.30 గంటల ప్రాంతానికి ఆమె బెంగళూరు చేరుకుంటారని ఆయన చెప్పారు. కాగా, శనివారం సాయంత్రమే ప్రభుత్వ లాంఛనాలతో పునీత్ అంత్యక్రియలకు ప్లాన్ చేసినప్పటికీ పోలీసులు, అధికారుల సూచన మేరకు ఆదివారానికి అంత్యక్రియలు వాయిదా వేసినట్టు పోలీసు ఉన్నతాధికారి ఒకరు తెలిపారు.

# పాక్ ఆర్మీ చీఫ్‌ను రాజీనామా చెయ్యమన్నందుకు ఐదేళ్ళ జైలు

ఇస్లామాబాద్,అక్టోబరు 30 ప్రజాపాలన ప్రతినిధి: పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ జనరల్ కమర్ జావేద్ బజ్వా రాజీనామా చేయాలని డిమాండ్ చేసిన ఓ వ్యక్తికి ఆ దేశ మిలిటరీ కోర్టు ఐదేళ్ళ జైలు శిక్ష విధించింది. జనరల్ బజ్వా పదవీ కాలాన్ని మరోసారి పొడిగించడంపై ఆందోళన వ్యక్తం చేస్తూ గత ఏడాది సెప్టెంబరులో ఆ వ్యక్తి ఓ లేఖ రాయడంతో దేశ ద్రోహం ఆరోపణలపై విచారణ జరిగింది. పాకిస్థాన్ మీడియా వెల్లడించిన వివరాల ప్రకారం, జనరల్ బజ్వా పదవీ కాలాన్ని పాకిస్థాన్ ప్రభుత్వం మరోసారి పొడిగించడంతో హసన్ అస్కరి అనే కంప్యూటర్ ఇంజినీరు గత ఏడాది సెప్టెంబరులో ఓ లేఖ రాశారు. జనరల్ బజ్వా రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. హసన్ తండ్రి పాక్ ఆర్మీ రిటైర్డ్ మేజర్ జనరల్ జఫర్ మెహ్దీ అస్కరి. హసన్ అస్కరి దేశద్రోహానికి పాల్పడినట్లు నమోదైన ఆరోపణలపై పాకిస్థాన్ మిలిటరీ కోర్టు విచారణ జరిపింది. ఈ ఏడాది జూలైలో జరిగిన విచారణలో అస్కరి తరపున పాక్ మిలిటరీ కోర్టు నియమించిన అధికారి ఒకరు ప్రాతినిధ్యంవహించారు. ఈ



విచారణ సందర్భంగా హసన్ తండ్రి అస్కరి ఓ ఫిర్యాదు చేశారు. కట్టుదిట్టమైన భద్రత నడుమ ఉన్న సాహివాల్ జైలులోని తన కుమారుడిని కలవడం చాలా కష్టమవుతోందని ఆరోపించారు. ఇస్లామాబాద్ హైకోర్టు ఈ కేసుపై జనవరిలో విచారణ జరిపింది. ఈ దేశ ద్రోహం కేసును రహస్యంగా విచారించాలని ఆదేశించింది. ఈ విచారణ ఏవిధంగా జరిగిందో, ఎటువంటి శిక్ష విధించారో అధికారికంగా ప్రకటన వెలువడకపోవడంతో నిందితుని తండ్రి లాహోర్ హైకోర్టు రావల్పిండి ధర్మాసనాన్ని ఆశ్రయించారు. తన కుమారుని తరపున వాదించేందుకు అతనికి నచ్చిన న్యాయవాదిని నియమించుకునేందుకు అవకాశం కల్పించలేదని ఆరోపించారు. తన కుమారుడిని రావల్పిండిలోని అడియాలా జైలుకు మార్చాలని కోరారు.

# దేవాదాయశాఖపై విమర్శలు వద్దు: మంత్రి శేఖర్‌బాబు



చెన్నై, అక్టోబరు 30 ప్రజాపాలన ప్రతినిధి: రాష్ట్ర దేవాదాయ శాఖపై బీజేపీ సహా ప్రతిపక్షపార్టీలు పనిగట్టుకుని పసలేని విమర్శలు చేస్తున్నాయని ఆ శాఖ మంత్రి పీకే శేఖర్‌బాబు పేర్కొన్నారు. తమ శాఖ పనితీరును న్యాయ స్థానాలు సైతం పలుమార్లు ప్రశంసించిన సందర్భాలున్నాయని ఆయన తెలిపారు. స్థానిక చూళై ప్రాంతంలో సుప్రసిద్ధ అంకాళపరమేశ్వరి ఆలయాన్ని శుక్రవారం ఉదయం అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ డీఎంకే ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఆక్రమణలో ఉన్న ఆలయ భూములను స్వాధీనం చేసుకోవడం, అన్ని కులస్థులవారిని అర్చకులుగా నియమించడం వంటి విప్లవాత్మకమైన చర్యలు చేపడుతుండటం చూసి ఓర్వలేకనే బీజేపీ తదితర పార్టీల నాయకులు ఆరోపణలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇకపై దేవాదాయ శాఖపై నిరాధార ఆరోపణలు చేస్తే చూస్తూ ఊరుకోమని ఆయన హెచ్చరించారు.

# గ్రామాల్లో చివరి ఇంటి వరకు న్యాయసేవలు అందించడమే లక్ష్యం..



తల్లాడ, అక్టోబర్ 30 (ప్రజాపాలన న్యూస్): ప్రస్తుతం సమాజంలో గ్రామాల్లో ప్రజలకు న్యాయసేవల పట్ల సరైన అవగాహన లేదని, మారుమూల గ్రామాల్లో సైతం ప్రతి చివరి ఇంటికి న్యాయ సేవలు అందించడమే లక్ష్యమని ఖమ్మంజిల్లా జడ్జి సీ. హరేకృష్ణ భూపతి పేర్కొన్నారు. శనివారం ఖమ్మంజిల్లా తల్లాడ మండలంలోని రెడ్డిగూడెం క్రీస్తుజ్యోతి కళాశాల ఎదురుగా జిల్లా న్యాయ సేవా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా లీగల్ సెల్ అథారిటీ సెక్రటరీ అహ్మద్ జావేద్ పాషా అధ్యక్షతన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా జడ్జి భూపతి మాట్లాడుతూ ఆజాధికా అమృత్ మహోత్సవ్ భాగంగా ఈ సదస్సును ఏర్పాటు చేశామన్నారు. అట్టడుగు వర్గాల వారికి కూడా న్యాయం అందాలనే ఉద్దేశ్యంతో ఇటువంటి సదస్సులు నిర్వహిస్తున్నామన్నారు. నిరక్షరాస్యులు, చట్టాలు తెలియనివారికి కూడా అవగాహన కల్పిస్తున్నామన్నారు. వీటితో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు అందుతున్నాయ.. లేదా అని తెలుసుకొని అర్హులైన వారికి పథకాలను అందిస్తున్నామన్నారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు మారుమూల గ్రామాల్లో సదస్సులు పెడితే మంచిదని భావించి న్యాయ సేవలను ప్రజలకు దగ్గర చేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా పలు చట్టాల గురించి ఆయన క్షుణ్ణంగా వివరించారు. ఆర్టికల్ 39ఏ చట్టం ప్రకారం న్యాయ సేవలు ఉచితంగా ఉపయోగించుకోవచ్చునన్నారు. ఈ చట్టం ద్వారా ఎవరైనా లీగల్ ద్వారా తన వాయిస్ ను వినిపించుకునేందుకు స్తోమత లేకపోతే ప్రభుత్వమే ఉచితంగా లాయర్ ను ఏర్పాటు చేసే అవకాశం ఈ చట్టంలో ఉందన్నారు. ఇటువంటి చట్టాలు ప్రజలకు తెలియదని, వారికోసమే ఈ చట్టాలు ఉన్నాయన్నారు. దీనిలో భాగంగా ఆయన ఉదాహరణకు ఒక మాట చెబుతూ.. ప్రతిరోజు చేపలు కావాలంటే ఎవరు ఇవ్వరని, కానీ చేపలు పట్టడం నేర్చుకుంటే నిరంతరం దొరుకుతాయన్నారు. తొలుత ఖమ్మం పోలీస్ కమిషనర్ విష్ణు ఎస్. వారియర్ మాట్లాడుతూ చట్టాల పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని, వీటి ద్వారా ప్రజలు సులువుగా న్యాయం దొరుకుతుందన్నారు. అంతకుముందు బార్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు మలీదు నాగేశ్వరరావు, అడిషనల్ కలెక్టర్ మధుసూదన రావు ప్రసంగించారు. తొలుత జ్యోతి జడ్జి, సీపీ ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం జడ్జి తో పాటు సిపి సదస్సులోని స్టాల్స్ ను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన వారికి కల్యాణలక్ష్మి చెక్కులు, ద్విచక్ర వాహనాలు తదితర సర్టిఫికెట్ లు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైరా ఏసిపి స్నేహ మెహ్రా, వైరా సీఐ వసంత కుమార్, ప్రముఖ న్యాయవాది ఇమ్మడి లక్ష్మీనారాయణ, తహసిల్దార్ గంటా శ్రీలత, ఎంపీడీవో రవీంద్రారెడ్డి, తల్లాడ ఎస్ఐ జీ. నరేష్, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.



## గోవిందపురం ఎ గ్రామంలో మిరప తోటను పరిశీలించిన సైంటిస్టులు

బోనకల్, అక్టోబర్ 30 ప్రజాపాలన ప్రతినిధి: మండల పరిధిలోని గోవిందాపురం ఎ గ్రామం లో వడ్డేబోయిన చుక్కయ్య మిరప తోటను గ్రామ సర్పంచ్ భాగం శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పరిశీలించిన సీనియర్ సైంటిస్టులు రుక్మిణి దేవి ,శ్రీరామ్ ,నాగ స్వాతి లు మిరపతోటను పరిశిలి0చి గ్రామంలోని మిరప తోట రైతులకు పలు సుచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బాగం.శ్రీనివాసరావు ,కావూరి.వెంకట్రావు ,వడ్డేబోయిన చుక్కయ్య మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

## గుండెధైర్యం, ఆత్మవిశ్వాసం ఉంటే ఎవరూ అడ్డుకోలేరు..



తల్లాడ, అక్టోబర్ 30 (ప్రజాపాలన న్యూస్):గుండెధైర్యం, ఆత్మవిశ్వాసం ఉంటే ఏ పనైనా ఎవరు అడ్డుకోలేరని ఖమ్మం పోలీస్ కమిషనర్ విష్ణు ఎస్. వారియర్ అన్నారు. ఈ కార్యక్రమం విజయవంతానికి బలంగా నమ్మి సంకల్పంతో పనిచేసిన వ్యక్తులు ఉన్నారని గుర్తుచేశారు. దీనికి నిదర్శనం మనం ఉన్న ప్రదేశం నుండి అటువైపు 5 కిలోమీటర్లు, ఇటువైపు 5 కిలోమీటర్లు వర్షం పడుతుందని, కానీ ఇక్కడ మాత్రం రావడంలేదని పేర్కొన్నారు. దీనికి తార్కాణం బలంగా నమ్మి పని చేస్తే విజయవంతం అవుతుందని ఈ సందర్భంగా అన్నారు. ఈ మాట విన్న ప్రజల నుండి వెంటనే హర్షధ్వానాలు వినిపించాయి. ఇదే విషయాన్ని జడ్జి భూపతి కూడా తన ప్రసంగంలో ఇదే విషయాన్ని ప్రస్తావించారు.

## వ్యవసాయ క్షేత్రన్ని పరిశీలించిన జిల్లా పరిషత్ చైర్మన్



యాదాద్రి అక్టోబర్ 30 వలిగొండ ప్రజా పాలన ప్రతినిధి వ్యవసాయంలో వచ్చేటటువంటి మార్పులను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ లాభదాయకమైన పంటలు వేయడం ద్వారా రైతులు అధిక లాభాలు పొందవచ్చని యాదాద్రి జిల్లా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి అన్నారు.శనివారం మండల పరిధిలోని నరసయ్య గూడెం గ్రామంలో రైతు చంద్రశేఖర్ రావు వ్యవసాయ క్షేత్రాన్ని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అనురాధ తో కలిసి పరిశీలించారు.అనంతరం రైతులు సాగు చేస్తున్న బొప్పాయి,మునగ, టమాటో, బంతి సాగు మరియు యాజమాన్య పద్ధతులను సాగు ఖర్చులు అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి నూతి రమేష్ రాజ్, గ్రామ సర్పంచ్ తుమ్మల దామోదర్, అరూర్ మాజీ పిఏసిఎస్ చైర్మన్ వాకిటి అనంతరెడ్డి, రైతు రమేష్,మండల వ్యవసాయ శాఖ అధికారి అంజలిదేవి, ఏఈఓ లు ప్రసన్న,నవిత,శృతి, స్వప్న,వెంకటేష్, సాయి,మహేష్,అంతయ్య, భగీరథ,వివిధ మండలాల మండల వ్యవసాయ అధికారులు,ఏడిఏ పద్మావతి,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## వీర్లపల్లి గ్రామంలో మైనింగ్ కొరకు ప్రజాభిప్రాయ సేకరణ: జిల్లా అదనపు కలెక్టర్ చంద్రయ్య




వికారాబాద్ బ్యూరో 30 అక్టోబర్ ప్రజాపాలన : వీర్లపల్లి గ్రామంలో మైనింగ్ కొరకు ప్రజాభిప్రాయ సేకరణ చేశామని జిల్లా అదనపు కలెక్టర్ చంద్రయ్య అన్నారు. శనిష్వారం మర్పల్లి మండల పరిధిలోని వీర్లపల్లి గ్రామంలో పర్యావరణ హితం ప్రజాభిప్రాయ సేకరణ కార్యమంలో భాగంగా జిల్లా అడిషనల్ కలెక్టర్ చంద్రయ్య రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ ఉపేందర్ రెడ్డి, మర్పపల్లి మండల ఎంపీడీఓ, గ్రామ సర్పంచ్ సుధాకర్ రెడ్డి లు పాల్గొన్నారు. వీర్లపల్లి గ్రామంలోని సర్వే నంబర్ 211- పిలో 15 ఎకరములు మైనింగ్ కోసం హైదరాబాద్ నివాసి నర్రేష్ కుమార్ లీజ్ కోసం అప్లై చేశాడని పేర్కొన్నారు. అందులో బాగంగా ప్రజా అభిప్రాయ సేకరణ నిర్వహించడం జరిగిందని వివరించారు. ఇందులో రైతుల పొలాలు ఉన్నాయని గ్రామస్తులు వారి అభిప్రాయాలు సభాముఖంగా విన్నవించారు. మైనింగ్ కోసం గుట్టను తవ్వడం వల్ల మట్టి తీసుకోవడానికి ట్రాక్టర్లు, లారీలు తిరగడంతో పంట పొలాలు పాడవుతాయి అని తెలిపారు. 15 ఎకరాలు తవ్వుకుంటూ పోతే మాకు ఉన్న భూములు కూడా పోతాయని ఆందోళన వ్యక్తం చేశారు. మాకు బ్రతుకుదెటరువు లేకుండా చేస్తారా అని ప్రశ్నించారు. మేము పశువులను, మేకలను, గొర్రెలను మేపుకుంటూ వ్యవసాయ పనులు చేసుకుని జీవనం కొనసాగిస్తున్నామని వివరించారు. వాతావరణ కాలుష్యం వలన రోగాలు వస్తే ఎవరు బాధ్యత వహిస్తారని నిలదీశారు. గ్రామస్తులు ఇక్కడ మైనింగ్ తీయుటకు ఒప్పుకోమని 200 మంది రైతులు ఏకాభిప్రాయంగా వ్యతిరేకించారు. మాకు జీవోనోపాధి కోసం ఒక కంపెనీని పెట్టండి అన్నారు. గ్రామస్తులకు బ్రతుకు దెరువు దొరుకుతుందని గుర్తు చేశారు. మైనింగ్ వల్ల కాంట్రాక్టు ర్ తప్ప మా గ్రామానికి ఎలాంటి ఉపయోగం ఉండదని స్పష్టం చేశారు. గ్రామస్తులు ప్రజా సేకరణ కార్యక్రమంలో విన్నవించుకున్నారు. గ్రామస్తులు అందరి అభిప్రాయాలు వీడియో ద్వారా రికార్డ్ చేయడం జరిగిందనీ జిల్లా అదనపు కలెక్టర్ చంద్రయ్యాయ అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ ఉపేందర్ రెడ్డి సర్పంచ్ సుధాకర్ రెడ్డి , ఎంపీటీసీ సుజాత వెంకట్ రెడ్డి ,ఎంపిడిఓ వెంకట్ రామ్ గౌడ్ , డిప్యూటీ తహశీల్దార్ రెవెన్యూ అధికారి కరుణాకర్, ఎంపీఓ , కార్యదర్శి గ్రామస్తులు పాల్గొన్నారు.

## మధిర మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తహసీల్దార్ సైదులుకి సన్మానం



మధిర అక్టోబర్ 30 ప్రజా పాలన ప్రతినిధి : మధిర మండల,పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఉత్తమ తహసీల్దార్ గా ప్రశంసాపత్రాన్ని అందుకున్న డి సైదులు కి శాలువా కప్పి చిరుసత్కారం చేశారు.ఈ సంధర్భంగా మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లిసూరంసెట్టి కిషోర్లి మాట్లాడుతూ.. మధిర మండల తాసిల్దార్ కార్యాలయానికి వస్తున్న రైతులు,ఇతరుల కు సకాలంలో అందుబాటులో ఉంటూ ధరణి సమస్యలను పరిష్కరించడం లో చొరవ చూపిస్తూ.. కోవిడ్,మరియు తుఫాన్ విపత్కర సమయంలోనూ సమస్యల పరిష్కారానికి సత్వరమే స్పందించి ప్రజలకు అందుబాటులో ఉంటూ ఉన్నతాధికారుల మన్ననలు పొందుతూ ప్రజల అందరి ప్రశంసలు అందుకుంటున్న తహసీల్దార్ సైదులు గారికి ఈ చిరు సత్కారం చేయటం చాలా ఆనందంగా ఉంది అన్నారు..ఈ కార్యక్రమంలో మధిర మండల ఎస్సీసెల్ అధ్యక్షులు దారా బాలరాజు మధిర నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తూమాటి నవీన్ రెడ్డి మధిర పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ జహంగీర్లి మాజీ సర్పంచ్ లికర్నాటి రామారావులికాంగ్రెస్ నాయకులు లిఆదిమూలం శ్రీనివాసరావు మైలవరపు చక్రి మొదలగు వారు పాల్గొన్నారు.

## ఎమ్మార్వో గౌతమ్ కుమార్ ను సత్కరించిన ఉప్పల్ ఎమ్మెల్యే సుభాష్ రెడ్డి



మేడిపల్లి, అక్టోబర్30 (ప్రజాపాలన ప్రతినిధి): ఉప్పల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ధరణి పోర్టల్ విజయవంతంగా సంవత్సరం పూర్తి అయిన సందర్భంగా ఉప్పల్ నియోజకవర్గంలోని ఉప్పల్ మండల తాహసిల్దార్ గౌతమ్ కుమార్, కాప్రా మండల తాహసిల్దార్ ఎస్తేర్ అనితలను ఘనంగా శాలువాలతో సత్కరించి అభినందించిన ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు బద్దం భాస్కర్ రెడ్డి, గడ్డం రవి కుమార్, గరిక సుధాకర్, రేపాక కుమారస్వామి, లక్ష్మీనారాయణ, మనోహర్ ,సూరం శంకర్, శ్రీధర్ పాల్గొన్నారు.

## రేమిడి చర్ల గ్రామం లో శ్రీ రాముడి గుడి ప్రతిష్ట మహొత్సవానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన లింగాల కమల్ రాజు



ఎర్రుపాలెం అక్టోబర్ 30 ప్రజా పాలన ప్రతినిధి: ఎర్రుపాలెం మండలం లోని రేమిడిచర్ల గ్రామం లో లక్ష్మినగర్ కాలనీ న%శీ%దు శ్రీరాముడి గుడి ప్రతిష్ట కార్యక్రమానికి జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా లింగాల కమల్ రాజు మాట్లాడుతూ శ్రీరాముడి గురించి చెబుతూ ఆయన పడిన బాధలను, అరణ్యవాసం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటి చైర్మన్ రంగిశెట్టి కోటెశ్వరరావు, డీసీసీబీ డైరెక్టర్ ఐలూరి వెంకటేశ్వర్ రెడ్డి, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పంభి సాంబశివరావు, యన్నం శ్రీనివాస్ రెడ్డి, ఎంపీపీ దేవరకొండ శిరీష, జడ్పిటిసి కవిత, మాజి జడ్పిటిసి అంకసాల శ్రీను, సర్పంచి పురుషోత్తం రాజు, ఎంపీటీసీ అప్పమ్మ, ఎర్రుపాలెం సొసైటీ చైర్మన్ ముల్పూరి శ్రీనివాసరావు, మండల యువజన అధ్యక్షులు కె. సాంబశివరావు, సర్పంచ్ మొగిలి అప్పారావు, భీమవరం ఎంపిటిసి సంక్రాంతి కృష్ణారావు, గుంటుపల్లి గోపవరం సర్పంచి కోట శ్రీనివాసరావు, ఎంపీటీసీ కిషోర్ బాబు, రైతు కమిటీ సభ్యులు బోర్ర మురళి మోహన్, వెంకట్రామి రెడ్డి, మండల కమిటీ సభ్యులు దేవరకొండరవి, ఎస్సీ సెల్ ఇనపనూరి భాస్కర్, బుచ్చిరెడ్డిపాలెం కృష్ణా రెడ్డి, ఎర్రుపాలెం గ్రామ శాఖ అధ్యక్షులు చిన్నం రాము, మాజీ మండల పార్టీ కార్యదర్శి బుర్ర నారాయణ, బనిగండ్లపాడు సర్పంచ్ జంగా పుల్లారెడ్డి, మండల మహిళా అధ్యక్షురాలు ఉమా మహేశ్వరి, చిరంజీవి, పెనుగొండ రవి, వివిధ గ్రామా ముఖ్యనాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సిమెంట్ బెంచీలు బహూకరణ



యాదాద్రి అక్టోబర్ 30 వలిగొండ ప్రజా పాలన ప్రతినిధి మండల పరిధిలోని మల్లెపల్లి గ్రామానికి చెందిన మాజీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గరిసే రవి కుమారుడు గరిసే హృషీకేష్ ఇటీవల ట్రాక్టర్ ప్రమాదంలో మృతి చెందగా అతని జ్ఞాపకార్థం మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం వద్ద 2 సిమెంట్ బెంచీలు,ఎల్లమ్మ గుడి వద్ద 1 సిమెంట్ బెంచి,మల్లెపల్లి గ్రామంలో 3 సిమెంట్ బెంచిలను శనివారం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బోల్ల లలిత శ్రీనివాస్,బత్తిని పాండు,సైదులు,అరుణ్,బొమ్మగాని మహేష్,గుండాల సాయి,మైసోళ్ల హరీష్,సాయి,ప్రవీణ్ పాల్గొన్నారు.

## పరమేశ్వర గుట్టను తవ్వడం ఆపాలి: జిల్లా విశ్వహిందూ పరిషత్



వికారాబాద్ బ్యూరో 30 అక్టోబర్ ప్రజాపాలన : హిందువుల ఆరాధ్య దైవం పరమేశ్వరుడు కొలువై ఉన్న పరమేశ్వర గుట్టను తవ్వడం వెంటనే ఆపాలని జిల్లా విశ్వహిందూ పరిషత్ డిమాండ్ చేసింది. శనివారం జిల్లా కేంద్రంలోని వికారాబాద్ ఎమ్మార్వో బోయిని కృష్ణకు జిల్లా విశ్వహిందూ పరిషత్ సభ్యులు ఫిర్యాదు పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వికారాబాద్ మండల పరిధిలోని పులుసుమామిడి గ్రామానికి సమీపంలో పరమేశ్వరుని గుట్ట ఉన్నదని పేర్కొన్నారు. హిందువుల ఆరాధ్య దైవమైన పార్వతీపరమేశ్వరుల కొలువై కొలువై ఉన్న గుట్టను తవ్వి ఎర్ర మట్టి ని తీసుకొని పోతున్నారని ఆరోపించారు. పరమేశ్వరుని గుట్టకు కుడివైపున మిషన్ భగీరథ ట్యాంకు సమీపములో ఆదివారం నుండి ఎర్ర మట్టిని తవ్వి తీసుకెళ్తున్నారని పేర్కొన్నారు. పులుసుమామిడి గ్రామస్తులు పరమేశ్వరుని గుట్టపై ఎర్రమట్టిని తవ్వకూడదని అడ్డుకున్న వారిపై ఎదురుదాడికి దిగుతున్నారని తెలిపారు. పరమేశ్వరుని గుట్టపై ఎర్రమట్టి నవ్వుతున్న కాంట్రాక్టర్ పై చట్టపరంగా తగు చర్యలు తీసుకోవాలని వికారాబాద్ ఎమ్మార్వోను కోరారు. ఆలయానికి సంబంధించిన మట్టిని పుట్టను ముట్టడానికి వీలులేదని హెచ్చరించారు. ఎర్రమట్టి తవ్వకాన్ని ఆపకపోతే హిందువులందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని ఎమ్మార్వో కార్యాలయం ముందు ధర్నాకు దిగుతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో జిల్లా విశ్వహిందూ పరిషత్ అధ్యక్షుడు బందెప్ప గౌడ్ కార్యదర్శి ప్రశాంత్ కుమార్ ప్రభాకర్ శ్రీశైలం శివ శంకర్ మానవ హక్కుల జిల్లా అధ్యక్షుడు నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్‌ది తుగ్లక్ పాలన: షర్మిల



ఇబ్రహీంపట్నం అక్టోబర్ 30 ప్రజాపాలన ప్రతినిధి :మంచాల మండలం .ప్రజా ప్రస్థానం పేరిట చేవెళ్ల నుండి చేపట్టిన పాదయాత్ర లోభాగంగా మంచాల మండలం జపాల నుండి బయలు దేరిన పాదయాత్రలో వైయస్ షర్మిల వెంట నడిచిన ఇబ్రహీంపట్నం నియోజకవర్గ0 నాయకులు ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అమృత సాగర్ మాదగోని జంగయ్య గౌడ్ మాట్లాడుతూ వైయస్ షర్మిల పాదయాత్ర లో భాగంగా ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో ని గ్రామాల్లో వైయస్ షర్మిలకు ప్రజలు బ్రామ్మరథం పడుతూ వైయస్ షర్మిల పలు సమస్యలతో స్వాగతం పలుకుతూ మీనానా గారువైయస్ రాజశేఖర్ రెడ్డి గారు ప్రజలకు మంచి పాలన అందించారు మీరు మా గ్రామలకు వస్తున్నారు అంటే మళ్ళీ మా రాజన్ననే వస్తున్నాడు అన్నంత సంతోషంగా ఉంది అని ప్రజలు అంటున్నారు మీరు మకోసం పాదయాత్ర చేస్తున్నారు మీ కోసం తప్పకుండ అండగా ఉంటాం అని చాలా గ్రామాల్లో ప్రజల మాటల్లో ఉన్నాం అని అన్నారు మళ్ళీ తెలంగాణ రాష్ట్రం లో రాజన్న రాజ్యం రావాలి అంటే అది వైయస్ షర్మిల అక్క కే సాధ్యం అన్నారు. మూడెకరాల భూమి ఇస్తానని మాట తప్పిన కెసిఆర్ డబల్ బెడ్రూమ్ అండ్ ఇవ్వలేని ప్రభుత్వం నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పించాలి పింఛన్ అందరికీ అందివ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం ఈ కార్యక్రమంలో మంచాల యాచారం మండలం కన్వీనర్లు నేనవత్ శ్రీనివాస్ నాయక్ పంది జయరాజ్ రాష్ట్ర బిసి సెల్ కార్యవర్గ సభ్యుడు ఉడుగుల బాస్కర్ గౌడ్ మంచాల మండలం యువజన విభాగం నాయకుడు ఎన్నుదుల మహేష్ భువనగిరి పార్లమెంట్ స్టీరింగ్ కమిటీ సభ్యులు గోరెంకాల నందకుమార్ ముదిరాజ్ బూర జంగయ్య గౌడ్ రాష్ట్ర యువజన విభాగం కార్యవర్గ సభ్యులు దూసరి వేణు ప్రసాద్ గౌడ్ బూడిద మహేందర జపాల గ్రామం సీనియర్ నాయకులు బాకున శ్రీకాంత్ నగేష్జి సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## మర్పల్లి మండల కార్యాలయంలో వారాంతపు పునఃసమీక్ష: ఎంపిడిఓ వెంకట్రామ్ గౌడ్



వికారాబాద్ బ్యూరో 30 అక్టోబర్ ప్రజాపాలన : గ్రామసభలు ఎంజిఎన్ఆర్ఇజిఎస్ లలో జరిగిన పనులలో పురోగతి పై వారాంతపు పునఃసమీక్ష సమావేశం నిర్వహించామని మర్పల్లి మండల ఎంపిడిఓ వెంకట్రామ్ గౌడ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామసభ ఆమోదించు కొరకు తేదీలను శనివారం మండల సమావేశంలో ఎపిఓ అంజిరెడ్డి తెలిపారని పేర్కొన్నారు. అందరి సమక్షంలో కార్యదర్శుల అభిప్రాయము తీసుకొని తేదీలను ఎంపిడిఓ ఖరారు చేశారు. సాంకేతిక సహాయకులు గ్రామపంచాయతీ వారీగా కావలసిన లేబర్, బడ్జెట్ తయారుచేసి గ్రామ సభ ఆమోదం పొందాలని సూచించారు. తీర్మానము కాపీని ఎంపీడీవో కార్యాలయంలో నవంబర్ 15వ తేదీ వరకు అందజేయాలని చెప్పారు. ప్రతి రోజు 30 మంది కూలీలు తగ్గకుండా చూడాలని వాచ్ అండ్ వార్డ్ పేమెంట్ వెంట వెంట చేయించాలని అదేశించారు. 2021- 22 సంవత్సరంనకు నర్సరీ లో రెండు టిప్పర్ల ఎర్ర మట్టి ఒక ట్రిప్పర్ నల్ల మట్టి ఒక ట్రాక్టర్లు పేడ ఎరువు వారం రోజుల్లో నర్సరీలో కొట్టి పూర్తి చేయాలన్నారు. 15000 మొక్కలకు పాకెట్స్ తయారు చేసుకోవాలని అదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపిఓ సోమలింగం ఏపిఓ అంజి రెడ్డి ఏసీ విఠల్ రావు , టిఏ లు కార్యదర్శులు పాల్గొన్నారు.

# యంగ్ హీరోకి ఇన్స్పిరేషన్ గా ప్రభాస్..!



పాన్ ఇండియన్ స్టార్ ప్రభాస్ పేరు ఇప్పుడు ఇండియన్ సినిమా దగ్గరే ఒక పెద్ద బ్రాండ్ గా మారిన సంగతి తెలిసిందే. అయితే ఇదే ప్రభాస్ తనకి మొట్ట మొదటి ఇన్స్పిరేషన్ అని న్యూ ఏజ్ టాలీవుడ్ యంగ్ హీరో అంటున్నాడు. అతడే సంతోష్ శోభన్. లాస్ట్ గా "ఏక్ మినీ కథ" సినిమాతో బ్రేక్ అందుకున్న ఈ యంగ్ హీరో నటించిన లేటెస్ట్ సినిమానే "మంచి రోజులొచ్చాయి". దర్శకుడు మారుతి తెరకెక్కించిన ఈ సినిమా నిన్ననే గ్రాండ్ ప్రీ వేడుక జరుపుకుంది. ఇందులో సంతోష్ పలు ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేసాడు. అసలు తనకి సినిమా అంటే ఏంటో పెద్దగా తెలియదు ఎలా తీస్తారు అనేవి తెలియని సమయంలో తెలిసిన ఒకే ఒక్క పేరు ప్రభాస్. ప్రభాస్ అన్న వల్లనే నేను కూడా నటుడిని కావాలని అనుకున్నాను. ప్రభాస్ అన్న ఇన్స్పిరేషన్ తోనే ఇండస్ట్రీకి రావాలనుకున్నాను అని ఈ యంగ్ హీరో సభాముఖంగా తెలియజేసాడు.

## రొమాంటిక్' హీరోయిన్ కేతికకు థ్యాంక్స్ చెప్పిన రామ్ గోపాల్ వర్మ..!



డైనమిక్ డైరెక్టర్ పూరి జగన్నాథ్ తనయుడు ఆకాశ్ పూరి, కేతికా శర్మ కలిసి నటించిన చిత్రం "రొమాంటిక్". పూరి జగన్నాథ్ టూరింగ్ టాకీస్, పూరి కనెక్ట్స్ పతాకాలపై పూరి జగన్నాథ్, ఛార్మి కలిసి నిర్మించిన ఈ చిత్రం నేడు విడుదలై సూపర్ హిట్ టాక్‌ని తెచ్చుకుంది. అయితే ఈ సినిమా చూసిన సినీ సెలబ్రిటీలు, అభిమానులు సోషల్ మీడియా వేదికగా స్పందిస్తూ రొమాంటిక్ టీంకు కంగ్రాట్స్ చెబుతున్నారు. అయితే తాజాగా దర్శకుడు రామ్ గోపాల్ వర్మ కూడా ట్విట్టర్ వేదికగా తన రివ్యూను ఇచ్చేశారు. రొమాంటిక్ భాషలో కంగ్రాట్స్ చెప్పిన వర్మ ఆకాష్ పూరిని రొమాంటిక్ థండర్ స్టార్ అని, కేతిక శర్మను రొమాంటిక్ హాట్ బ్యూటీ అంటూ కొనియాడారు. అయితే వీరిద్దరూ కూడా తమ కెమిస్ట్రీతో బాక్సాఫీస్ ను బర్న్ చేశారని, ఇలాంటి సినిమాను రూపొందించిన దర్శకుడు అనీల్ పాదూరి, నిర్మాతలు పూరి, ఛార్మిలకు సెల్యూట్ చెప్పారు. కాగా ఈ ట్వీట్‌కి స్పందించిన హీరోయిన్ కేతిక శర్మ వర్మకు థాంక్స్ చెప్పింది. దానికి వర్మ రిప్లై ఇస్తూ హే కేతిక మాకు హాట్ అండ్ రొమాంటిక్ ఫీల్ తెప్పించిన నీకు నేను, ఆడియన్స్ థాంక్స్ చెప్పాలని అన్నాడు.

## శ్యామ్ సింగరాయ్' వెనక్కి తగ్గే ఆలోచన చేస్తున్నాడా?




నేచురల్ స్టార్ నాని హీరోగా రాహుల్ సాంకృత్యన్ దర్శకత్వంలో 'శ్యామ్ సింగరాయ్' సినిమా రూపుదిద్దుకున్న సంగతి తెలిసిందే. వెంకట్ బోయనపల్లి నిర్మించిన ఈ సినిమాలో సాయిపల్లవి, కృతి శెట్టి, మడోన్నా సెబాస్టియన్ కథానాయికలుగా సందడి చేయనున్నారు. వైవిధ్యభరితమైన కథాకథనాలతో, చారిత్రక నేపథ్యంతో తెరకెక్కిన ఈ సినిమా డిసెంబర్ 24వ తేదీన విడుదల కానుంది. అయితే డిసెంబర్ 17వ తేదీన 'పుష్ప' వస్తున్నా కూడా శ్యామ్ సింగరాయ్ వెనక్కి తగ్గే ఆలోచన చేయలేదు కానీ ఇప్పుడు మాత్రం వెనక్కి తగ్గే ఆలోచన చేస్తున్నట్టు తెలుస్తుంది. కారణం డిసెంబర్ 24వ తేదీన బాలయ్య-బోయపాటి హ్యాట్రిక్ సినిమా 'అఖండ'ను విడుదల చేయాలని అనుకుంటున్నారట. ఇదే కనుక జరిగితే డిసెంబర్ 24వ తేదీ నుంచి శ్యామ్ సింగరాయ్ తప్పుకునే అవకాశాలు ఉన్నాయని ప్రచారం జరుగుతుంది. మరి ఇందులో ఎంత మేరకు వాస్తవం ఉ ఒదనేది తెలియాలంటే కొద్దిరోజులు ఆగాల్సిందే.

# చిరంజీవి సరసన శ్రుతిహాసన్..?



వెటరన్ స్టార్ల సరసన నటించేందుకు కొందరు భామలు అంగీకరించని సంగతి తెలిసిందే. తమకంటే రెండు మూడు రెట్ల వయసు ఉన్న అగ్ర హీరోలకు సంతకం చేయడానికి ససేమిరా అనేస్తున్నారు. ఆ సమస్య టాలీవుడ్ లో పలువురు అగ్ర హీరోలకు ఎదురవుతూనే ఉంది. అయితే మెగాస్టార్ చిరంజీవి సరసన నటించేందుకు ప్రముఖ కథానాయికలకు ఎలాంటి అభ్యంతరాలు లేవని ఇటీవల ప్రూవైంది. ఖైదీనంబర్ 150 చిత్రంతో రీఎంట్రీ ఇస్తున్న మెగాస్టార్ కోరగానే అందాల చందమామ కాజల్ కథానాయికగా నటించింది. అయితే అప్పట్లో కథానాయిక కోసం చాలా వేచి చూడాల్సి వచ్చింది. ఆ తర్వాత సైరా నరసింహారెడ్డి కోసం నయనతార -తమన్నాలను లాక్ చేయడంలో చిత్రబృందం సఫలమైంది. ఇప్పుడు చిరు నటిస్తున్న బ్యాక్ టు బ్యాక్ సినిమాలకు కథానాయికల్ని వెతుకుతున్నారు. గాడ్ ఫాదర్ లో చిరుకి నాయిక ఉండదు. తదుపరి బాబి.. మెహర్ చిత్రాలకు కథానాయికలు అవసరం. బాబీ దర్శకత్వంలో మెగాస్టార్ చిరంజీవి 154వ చిత్రం నవంబర్ లో గ్రాండ్ గా లాంచ్ చేయడానికి సిద్ధమవుతున్నారు. ఈ చిత్రం పూర్తి కమర్షియల్ ఎంటర్ టైనర్ అన్న సంగతి తెలిసిందే. ఇందులో మెగాస్టార్ చిరంజీవి అల్ట్రా మాస్ అవతార్ లో కనిపించనున్నారు. ఈ చిత్రంలో కథానాయిక గురించి రకరకాల ఊహాగానాలు వైరల్ అవుతున్నాయి. ఈ సినిమాలో చిరు కథానాయికగా నటించేందుకు అందాల సుందరి శ్రుతిహాసన్ తో చర్చలు జరుపుతున్నట్లు తాజా సమాచారం. శ్రుతి తదుపరి భారీ బడ్జెట్ పాన్-ఇండియా గ్యాంగ్ స్టర్ డ్రామా సాలార్ లో ప్రభాస్ తో రొమాన్స్ చేస్తున్న సంగతి విధితమే. శ్రుతి ఇంతకుముందు పవన్ కల్యాణ్ గబ్బర్ సింగ్ లోనూ నటించిన సంగతి తెలిసిందే. ఇప్పుడు అన్నయ్యతోనూ ఆఫర్ అందుకుంటోంది. చిరు154 కి సంబంధించిన మరిన్ని వివరాలు వెల్లడి కావాల్సి ఉంది. బాబి చిత్రానికి వాల్తేర్ శీను అనే టైటిల్ ని పరిశీలించిన సంగతి తెలిసిందే. త్వరలోనే ఈ చిత్రం ప్రారంభం కానుంది. మరోవైపు చిరు భోళా శంకర్ నవంబర్ 11న లాంచ్ కానుంది. మెహర్ రమేష్ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తారు.

# రవితేజ మాస్ స్పీడ్ తన 70వ సినిమాకీ రంగం సిద్ధం.!




మన టాలీవుడ్ లో ఉన్నటువంటి అతి కొద్ది మంది ఎనర్జిటిక్ హీరోస్ లో మాస్ మహారాజ్ రవితేజ కూడా ఒకరు. రవితేజ స్పీడ్ అయితే ఇప్పుడు మాత్రం మామూలుగా లేదని చెప్పాలి. ఈ ఏడాది తన భారీ హిట్ "క్రాక్" ఇచ్చిన బూస్టప్ తో ఈ ఒక్క ఏడాదిలో నాలుగు సినిమాలు లైనప్ లో పెట్టేసాడు. జస్ట్ గత కొన్ని రోజులు కితమే దసరా సందర్భంగా దర్శకుడు త్రినాథరావు నక్కినతో.."ధమాకా" అంటే ఇంట్రెస్టింగ్ ప్రాజెక్ట్ ను తన 69 సినిమాగా అనౌన్స్ చెయ్యగా ఇపుడు ఈ తక్కువ గ్యాప్ లోనే 70 వ సినిమాకీ రంగం సిద్ధం చేసేసాడు మాస్ మహారాజ్ ఈరోజు అప్డేట్ ఇచ్చి దీనిపై కంప్లీట్ డీటెయిల్స్ ను రేపు ఉదయం 10 గంటల 8 నిమిషాలకు రివీల్ చేస్తున్నట్టుగా కన్ఫర్మ్ చేశారు. మరి ఈ కొత్త ప్రాజెక్ట్ రవితేజ ఎవరితో ప్లాన్ చేసారో తెలియాలి అంటే రేపటి వరకు ఆగక తప్పదు.

# ఇలా ఎఫ్ 3 టీమ్ లో .. చేరిందో లేదో కానీ ..!



యంగ్ డైరెక్టర్ అనీల్ రావిపూడి ఎఫ్ -2 కి సీక్వెల్ గా ఎఫ్ -3ని తెరకెక్కిస్తోన్న సంగతి తెలిసిందే. ఎఫ్ -2 లో నటించిన నటీనటులతోనే ఈ సీక్వెల్ ని తెరకెక్కిస్తున్నారు. అయితే ఇందులో కథాంశం యూనిక్ గా ఉంటుందని కామెడీ.. ఎమోషన్ కంటెంట్ హైలైట్ గా సాగుతుందని కూడా రావిపూడి వెల్లడించారు. వెంకటేష్ కు జోడీగా తమన్నా..వరుణ్ తేజ్ కి జోడీగా మెహ్రీన్ నటిస్తున్నారు. ఇక మూడవ హీరోయిన్ సోనాల్ చౌహాన్ ని ఇటీవల ఎంపిక చేసుకున్న సంగతి తెలిసిందే. సోనాల్ రాకతో అంతా మారిపోయింది. ఇందులో సోనాల్ పాత్ర కూడా ఆద్యంతం ఆకట్టుకుంటుందని యూనిట్ తెలిపింది. సోనాల్ ఎంట్రీతో సినిమాకు మంరింత మసాలా దట్టించినట్లు అయిందని చిత్ర వర్గాలు భావిస్తున్నాయి. ఇప్పటికే ఈ ముంబై సోయగం ఆన్ సెట్స్ నుంచి రెడ్ హాట్ శారీలో మంటలు రేపిన ఫోటోలు ఇన్ స్టాలో వైరల్ గా మారిన సంగతి తెలిసిందే. కట్టుబొట్టు..చీరలో సోనాల్ స్టైలే వేరు. ఇప్పటికే పలు హిట్ చిత్రాల్లో నటించి టాలీవుడ్ ఆడియన్స్ ని ఆకట్టుకుంది. అంతకు ముందు టెంప్టింగ్ ఫోటోషూట్లతో ఇన్ స్టాలో మంటలు రేపిన సందర్భాలు కోకొల్లలు. తాజాగా సోనాల్ మరోసారి లోదుస్తుల్లో అగ్గి రాజేస్తోంది. టాప్ అండ్ బాటమ్ లో బ్లాక్ అండ్ బ్లాక్ దుస్తుల్లో మంటలు రేపుతోంది. సోనాల్ కవ్వింత కట్టిపడేస్తోంది. ప్రస్తుతం ఈ ఫోటో ఇన్ స్టాలో వైరల్ గా మారింది. ఫాలోవర్స్ నుంచి కామెంట్లు అదే స్థాయిలో పడుతున్నాయి. తెలుగులో సోనాల్ కెరీర్ మ్యాటర్ ని ప్రస్తావిస్తే .. రెయిన్ బో చిత్రంతో పరిశ్రమలో ఎంట్రీ ఇచ్చింది. ఆ తర్వాత బాలయ్య సరసన లెజెండ్ లో సెకెండ్ లీడ్ లో నటించింది. ఆ సినిమా హిట్ గుర్తింపు నిచ్చింది. ఈ నేపథ్యంలోనే పండగ చేస్కో షేర్ చిత్రాల్లో అవకాశాలు అందుకుంది. ఆ తర్వాత మళ్లీ బాలయ్యే అకాశాలు కల్పించారు. డిక్టేటర్ రూలర్ చిత్రాల్లో నటించింది. కానీ ఆ చిత్రాలు రెండు బాక్సాఫీస్ వద్ద రాణించలేదు. కొంత గ్యాప్ తర్వాత అనీల్ రావిపూడి ఎఫ్ 3 లో నటించే ఛాన్స్ ఇచ్చారు. ఈ సినిమాపై చాలా ఆశలే పెట్టుకుంది సోనాల్.






Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printing at : Unyted Publications, From H.no: #5+-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16 ANDHRAPRADESH, India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com